ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -351 పేజీలు - 08 వెల - 04/- గురువారం20 నవంబర్ 2025


## సత్యసాయి సాయి ప్రేమ, సేవా మార్గం

# ప్రపంచానికి ఆదర్శం







### సర్వమానవ సంక్షేమమే బాబా ధ్యేయం

**భూమిపై మనం చూసిన దేవుడు ఆయనే**

**శతజయంతి ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు**



**అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు**

**ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు**

**ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి**

**సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని**

పుట్టపర్తి, **నవంబర్ 19 ఆంధ్ర ప్రగతి** సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది. మిగతాది 2 లో...

## నేడు బీహార్ సిఎంగా నితీశ్ ప్రమాణం

**పదోసారి ప్రమాణం చేయబోతున్న నితీశ్**

**ఎన్‌డిఎ నేతగా ఏకగ్రీవంగా ఎంపిక..**

**నేటి ప్రమాణోత్సవానికి మోడీ, అమిత్ షా తదితరుల హాజరు**



పాట్నా, **నవంబర్ 19 ఆంధ్ర ప్రగతి** బిహార్‌లో నితీశ్ కుమార్ సారథ్యంలో ఎన్డీయే కొత్త ప్రభుత్వం గురువారం కొలువు తీరనుంది. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగియనుండటంతో ముఖ్యమంత్రి పదవికి నితీశ్ కుమార్ బుధవారం సాయంత్రం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను సమర్పించారు. ఎన్డీయే సభ్యుల మద్దతు లేఖను గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని గవర్నర్‌ను కోరారు. మిగతాది 2లో...

## ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

**ఐదురోజుల కస్టడీకి కోర్టు అనుమతి**




హైదరాబాద్, **నవంబర్ 19 ఆంధ్ర ప్రగతి**
పైరసీ సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి అరెస్టైన తరవాత పోలీసులు కస్టడీ కోరారు. ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు రవి కస్టడీకి అనుమతిస్తూ హైదరాబాద్ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఐదు రోజుల కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రేపటి నుంచి ఐబొమ్మ రవిని కస్టడీలోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించనున్నారు. మిగతాది 2లో...

## ఆధ్యాత్మిక వెలుగునిచ్చిన అరుదైన శక్తి బాబా



**ఎందరినో ప్రభావిత చేసిన సత్యసాయిబాబా**

**శతజయంతి ఉత్సవాల్లో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

పుట్టపర్తి, **నవంబర్ 19 ఆంధ్ర ప్రగతి** ఎంతో మందిని ప్రభావితం చేసిన వ్యక్తి శ్రీ సత్యసాయిబాబా అని ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు.. ప్రపంచానికి ఆధ్యాత్మికంగా వెలుగులిచ్చిన అరుదైన శక్తి శ్రీ సత్యసాయి బాబా అని పవన్ కళ్యాణ్ అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి శతజయంతి వేడుకల్లో ఆయన ప్రసంగించారు. అనంతపురం లాంటి వెనుకబడిన ప్రాంతంలో మిగతాది 2లో...

## పాలనలో ఇందిరాగాంధీ రోల్ మోడల్

**ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం**

**ఇందిరకు ఘనంగా నివాళి అర్పించిన సిఎం**

**జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ**

హైదరాబాద్,**నవంబర్ 19 , జర్నలిస్ట్ జర్నీ న్యూస్:**పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సిఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. మిగతాది 2లో...



## ధనుంజయ్, కృష్ణమోహన్ రెడ్డిలపై సిఐడి కేసు

**ఎసిబి కోర్టు ముందు లొంగిపోవాలని హైకోర్టు ఆదేశం**

అమరావతి, **నవంబర్ 19 ఆంధ్ర ప్రగతి**
ఏపీలోని మద్యం కుంభకోణం కేసులో రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డితోపాటు బాలాజీ గోవిందప్పలకు డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేస్తూ ఏసీబీ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని మిగతా2లో...



## మళ్లీ దద్దరిల్లిన మారేడుమిల్లి

**ఏపీ అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్**

**ఏడుగురు మావోయిస్టులు మృతి**

**వీరిలో ముగ్గురు మహిళలు**

**: ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్ చంద్ర లడ్హా వెల్లడి**



అమరావతి **నవంబర్ 19 ఆంధ్ర ప్రగతి**
ఏపీలోని అల్లూరి సీతారామ రాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతం మళ్లీ కాల్పుల మోతతో దద్దరిల్లింది. బుధవారం తెల్లవారుజామున జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌ను ఏపీ ఇంటెలిజెన్స్ అదనపు డీజీ మహేశ్ చంద్ర లడ్హా ధ్రువీకరించారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టు అగ్రనేత మడ్వి హిడ్మాతో పాటు మరో ఐదుగురి ఎన్‌కౌంటర్ జరిగిన తర్వాతి రోజే ఈ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం. మిగతాది 2లో...

# ప్రతి ఎకరాకు నీరిస్తాం

## అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం**

**గాడిన పెట్టి ముందుకెళ్తున్నాం**

**సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లతో సాగుతున్నాం**

**రైతులు సేంద్రియ వ్యవసాయంతో సాగాలి**

**పంటలను విదేశాలకు ఎగుమతి చేసే దశ రావాలి**

కడప, **నవంబర్ 19 ఆంధ్ర ప్రగతి** వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వసం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు పునరుద్ఘాటించారు. తాము తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు చక్కదిద్దుతున్నామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నామని, సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని చంద్రబాబు చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ముందుకు మిగతాది 2లో...




## నేడు హైదరాబాద్‌లో సీబీఐ కోర్టుకు జగన్

**వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించిన కోర్టు**

**జగన్ వ్యక్తిగత హాజరు మినహాయింపును వ్యతిరేకించిన సీబీఐ**

**ఆరేళ్లుగా జగన్ కోర్టుకు రావడం లేదని తెలిపిన దర్యాప్తు సంస్థ**




**హైదరాబాద్, నవంబర్ 19 ఆంధ్ర ప్రగతి**
వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సుదీర్ఘ కాలం తర్వాత అక్రమాస్తుల కేసులోనేడు (గురువారం) హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరుకానున్నారు మిగతాది 2లో...

# ప్రపంచానికి ఆదర్శం

(మొదటి పేజి తరువాయి)

కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్,నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందికి మార్గం చూపాయని కొనియాడారు.ప్రేమ, శాంతితో కూడిన వసుదైక కుటుంబ భావన సత్యసాయిదని తెలిపారు. విశ్వశాంతి, విశ్వసేవను బాబా మనకు చాటి చెప్పారని అన్నారు. మానవ జీవితంలో సేవ చాలా ముఖ్యమని సత్యసాయి చెప్పారని గుర్తుచేశారు. అందరినీ ప్రేమించాలి.. అందరికీ సేవ చేయాలి.. ఇదే బాబా నినాదమని వివరించారు. గుజరాత్ భూకంపం వచ్చినప్పుడు బాబా సేవాదళ్ సేవలందించిందని గుర్తుచేశారు. పేదలకు ఎప్పుడు ఆపద వచ్చినా.. బాబా సేవాదళ్ ఆదుకుంటుందని ప్రశంసించారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలందించారనిపేర్కొన్నారు.

------------------

## సర్వమానవ సంక్షేమమే బాబా ధ్యేయం

### శతజయంతి ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు

పుట్టపర్తి, **నవంబర్ 19 ఆంధ్ర ప్రగతి** విశ్వశాంతి, సర్వమానవ సంక్షేమమే సత్యసాయి బాబా మార్గమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భూమిపై మనకు తెలిసిన.. మనం చూసిన దైవస్వరూపం

సత్యసాయిబాబా అని కొనియాడారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో చంద్రబాబు మాట్లాడారు. ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్, పలువురుమంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారు. ప్రపంచమంతా ప్రేమను పంచారు. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెప్పేవారు. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. 102 విద్యాలయాలు నెలకొల్పారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోంది. ట్రస్ట్‌కు 7లక్షల మందికి పైగా వాలంటీర్లు ఉన్నారు. ప్రభుత్వాల కంటే వేగంగా సత్యసాయి స్పందించేవారు. ఆయన ప్రేమ సిద్దాంతాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి. సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. సత్యసాయి సిద్దాంతాన్ని అందరూ అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన సేవా సిద్దాంతాలను విశేషంగా అభినందించారు. ప్రపంచం చూసిన ప్రత్యక్ష దైవం, ప్రేమ, సేవలకు ప్రతిరూపం శ్రీ సత్యసాయి బాబా. సత్యసాయి బాబా జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సత్యసాయి బాబా వ్యక్తిత్వంలో ఒక అసాధారణ ఆకర్షణ ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. నాస్తికులని కూడా ఆధ్యాత్మికత వైపు మళ్లించే శక్తి ఆయనలో ఉందని అన్నారు చంద్రబాబు.. 'మానవ సేవే మాధవ సేవ' అనే బాబా సిద్దాంతమే ప్రపంచానికి నిజమైన సందేశమని సీఎం అన్నారు. సత్యసాయి బాబా ఒకటో తరగతి నుండి పీహెచ్‌డీ వరకు పూర్తిగా ఉచితంగా





విద్య అందించి లక్షల్లో విద్యార్థుల భవిష్యత్తును మలిచారని చంద్రబాబు గుర్తుచేశారు. కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా, ఆస్పత్రులు, నీటి ప్రాజెక్టులు, సేవా సంస్థలు ద్వారా వేలాది మందికి ప్రాణాధారం అయ్యారని తెలిపారు. భక్తులపై అపారమైన ప్రేమ చూపిన సత్యసాయి బాబా, వారిని ఎల్లప్పుడూ 'బంగారూ' అని పిలిచేవారని సీఎం గుర్తుచేశారు. అది ఆయన హృదయపూర్వక ప్రేమకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. 'సత్యసాయి సిద్దాంతం అందరూ అర్థం చేసుకోవాలి' సూచించారు.. ప్రపంచమంతా ప్రేమను పంచారు.. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెబుతారని తెలిపారు.. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారిన గుర్తించారు.. ఏకంగా 102 విద్యాలయాలు నెలకొల్పారు.. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారని.. ఏకంగా 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోందని తెలిపారు సీఎం నారా చంద్రబాబు నాయుడు..

# పాలనలో ఇందిరాగాంధీ రోల్‌మోడల్

(మొదటి పేజి తరువాయి)

మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు. వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం డిసెంబరు 9 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు.ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు

చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలని సీఎం అన్నారు.

# ప్రతి ఎకరాకు నీరిస్తాం

(మొదటి పేజి తరువాయి)

.తీసుకుని వెళుతున్నామని అన్నారు. కడప జిల్లాలో అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. తాను కూడా రైతు బిడ్డనే అని చెప్పిన చంద్రబాబు, తనకు రైతుల సమస్యలు బాగా తెలుసని చెప్పారు. రైతులను ఆదుకునేందుకు రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. కడపజిల్లా పెండ్లిమర్రిలో ఈ సాయంత్రం నిర్వహించిన రచ్చబండ లో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు రైతులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు పలు అంశాలు వెల్లడించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అమలు చేశామని చంద్రబాబు అన్నారు. సూపర్‌సిక్స్ సాధ్యమేనా అని ప్రశ్నించారు.. సూపర్‌సిక్స్ హామీలను సూపర్‌హిట్ చేశాం అన్నారు. రెండో విడత పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేశాం అన్నారు. రాష్ట్రంలో 47 లక్షల



మంది రైతులకు రూ.3,200 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేలు చొప్పున జమ చేశామని అన్నారు. 2024 జనవరి 19న 'రా కదిలి రా' కార్యక్రమం కోసం కమలాపురం వచ్చాను.. నాడు ఏ ఉత్సాహంతో ఉన్నారో.. ఇప్పుడూ అదే ఉత్సాహంతో ఉన్నారు.కడపలో నిర్వహించిన మహానాడును విజయవంతం చేశారు.మహానాడు ద్వారా కడప గడ్డపై టీడీపీ సత్తా ఏంటో నిరూపించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా హామీలు అమలు చేస్తున్నాం అని అన్నారు. అయితే రైతులు ప్రకృతి సేద్యంపై దృష్టి పెట్టి లాభాలు పెంచుకోవాలని సూచించారు. మనం పండించిన పంటలను ఇతర దేశాలకూ ఎగుమతి చేయాలి,ఇతర దేశాలకు ఎగుమతి చేస్తేనే రైతులకు ఆదాయం వస్తుంది,పాత పద్ధతిలోనే వ్యవసాయం చేస్తామంటే.. రైతులకు ఇబ్బందులు వస్తాయన్నారు. రైతుల అభివృద్ధి కోసం పంచ సూత్రాలు తీసుకొచ్చాం..పంచ సూత్రాలను రైతులు అమలు చేస్తే.. సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. రైతులు డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలన్నారు. డబల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రంలో ఎప్పుడూ లేని అభివృద్ధి చేస్తున్నాం అని వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం జనసేన, బీజేపీతో కలిసి పనిచేస్తున్నాం అని అన్నారు. నేనూ రైతుబిడ్డనే.. మా నాన్నకు వ్యవసాయంలో సహాయం చేసేవాడిని. ఎన్ని ఇబ్బందులొచ్చినా.. నదుల అనుసంధానం పూర్తి చేస్తా..నదుల అనుసంధానం పూర్తి చేసి.. అన్ని ప్రాంతాలకు నీళ్లు ఇస్తాం,రైతులకు రూ.10 వేల కోట్ల విలువైన విద్యుత్‌ను ఉచితంగా ఇస్తున్నాం. రాయలసీమలో పుట్టాను.. రాయలసీమ ప్రజల కష్టాలు తెలుసు అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు విస్మరిస్తే రాయలసీమ ఎడారి అవుతుందన్నారు, రాయలసీమ ప్రజల్లో ఆశలు చిగురింపచేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.

# నేడు బీహార్ సిఎంగా నితీశ్ ప్రమాణం

(మొదటి పేజి తరువాయి)

ఇందుకు గవర్నర్ సానుకూలంగా స్పందించారు. నితీశ్ రాజీనామాను వెంటనే ఆమోదించారు. నితీశ్ వెంట గవర్నర్‌ను కలిసి వారిలో ఎల్‌జేపీఆర్‌వీ చీఫ్ చిరాగ్ పాశ్వాన్, ఆర్ఎల్ఎం చీఫ్ ఉపేంద్ర కుష్వాహ తదితరులు ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు దిశగా బుధవారం ఉదయం నుంచి పాట్నాలో వేగంగా పరిణామాలు చోటుచేసుకున్నాయి. జేడీయూ ఎమ్మెల్యేలు సమావేశమై పార్టీ శాసనసభా పక్ష నేతగా నితీశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ లెజిస్లేచర్ పార్టీ నేతలు సైతం సమావేశమై పార్టీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా తిరిగి కొనసాగించాలని నిర్ణయించారు. అనంతరం ఎన్డీయే సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దిలీప్ జైశ్వాల్, సామ్రాట్ చౌదరి, చిరాగ్ పాశ్వాన్, కేశవ్ ప్రసాద్ మౌర్య, విజయ్ కుమార్ సిన్హా, రాజు తివారి సహా ఎన్డీయేకు చెందిన 202 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఎన్డీయే లెజిస్లేచర్ పార్టీ నేతగా నితీశ్ కుమార్ పేరును సామ్రాట్ చౌదరి ప్రతిపాదించగా, ఎమ్మెల్యేలంతా బలపరిచారు. దీంతో నితీశ్ 10వ సారి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ఈ సమావేశానంతరం నితీశ్ సారథ్యంలోని పలువురు నేతలు గవర్నర్‌ను కలుసుకున్నారు. మరోవైపు, నితీశ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాట్నాలోని గాంధీ మైదానంలో 20వ తేదీ మధ్యాహ్నం 11.30 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరవుతున్నారు.

# ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

(మొదటి పేజి తరువాయి)

పైరసీ మాఫియాకు సంబంధించిన వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు.వారం రోజుల పాటు ఇమంది రవిని కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో సైబర్ క్రైమ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న జడ్జి.. రవిని ఐదు రోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతించారు. కస్టడీ విచారణలో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసుపై ఈడీ దృష్టి సారించింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పైరసీ మూవీ రాకెట్ ఐబొమ్మ కీలక సూత్రధారి రవిని సైబర్ క్రైమ్ పోలీసులు గత శనివారం కూకట్‌పల్లిలో అరెస్టు చేశారు. ఓటీటీ వేదికల్లోని కంటెంట్ సహా కొత్తగా రిలీజ్ అయిన సినిమాలు పైరసీ చేస్తూ సినీ పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగించాడు. గత ఏడేళ్లుగా ఐ బొమ్మ, బప్పం, ఐవిన్, ఐరాధ టీవీ పేర్లతో వెబ్‌సైట్‌లు నిర్వహించాడు.

# మళ్లీ దద్దరిల్లిన మారేడుమిల్లి

(మొదటి పేజి తరువాయి)

మహేశ్ చంద్ర లడ్హా విలేకరుల సమావేశంలో ఎన్‌కౌంటర్ వివరాలను వెల్లడించారు. నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు భద్రతా బలగాలు ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. మంగళవారం జరిపిన ఆపరేషన్‌కు కొనసాగింపుగా తాజా ఎన్‌కౌంటర్ జరిగింది. ఇప్పటి వరకు ఏడుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ముగ్గురు మహిళా మావోయిస్టులు ఉన్నారు. మృతుల్లో శ్రీకాకుళానికి చెందిన మేటూరి జోగా రావు ఎలియాస్ 'టెక్' శంకర్‌తో పాటు జ్యోతి ఎలియాస్ సరిత, సురేశ్ ఎలియాస్ రమేశ్, లోకేశ్ ఎలియాస్ గణేశ్, సైను ఎలియాస్ వాసు, అనిత, షమ్మీ లు ఉన్నారు.శంకర్.. ఏఓబీ ఏరియా కమిటీ మెంబర్‌గా ఉన్నారు. టెక్నికల్ ఆపరేషన్, ఆయుధాల తయారీ, కమ్యూనికేషన్‌లో ఈయనకు మంచి పట్టున్నది. కాగా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా ఎన్టీఆర్, కృష్ణా, కాకినాడ, కోనసీమ, ఏలూరు జిల్లాల నుంచి ఇప్పటికే 50 మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్టు ఆయన చెప్పారు. ఇంత పెద్ద మొత్తంలో మావోయిస్టులు అరెస్ట్ కావటం ఇదే తొలిసారి అని వివరించారు. వీరిలో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు ముగ్గురు, ప్లాటూన్ సభ్యులు 23 మంది, డివిజినల్ కమిటీ సభ్యులు ఐదుగురితో పాటు ఏరియా కమిటీ సభ్యులు 19 మంది ఉన్నారని వివరించారు. భద్రతా దళాలు 45 ఆయుధాలు, 272 రౌండ్ల బుల్లెట్లు, రెండు మ్యాగజైన్లు, 750 గ్రాముల వైరు, ఇతర మెటీరియల్‌ను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. పోలీసులు.. మావోయిస్టుల కదలికలను ఛత్తీస్‌గఢ్ నుంచి గమనిస్తున్నారనీ, వారి కార్యకలపాల గురించి తెలుసుకున్న తర్వాతే తాజా ఆపరేషన్‌ను చేపట్టినట్టు వివరించారు. ఇక మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న మావోయిస్టుల కూడా పట్టుకునేందుకు బృందాలు రంగంలోకి దిగాయని చెప్పారు.

# నేడు హైదరాబాద్‌లో సీబీఐ కోర్టుకు జగన్

.(మొదటి పేజి తరువాయి)

ఈ కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించడంతో, కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

గత ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరుకాలేదని, ప్రస్తుతం ఈ కేసుల్లోని డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ఆయన భౌతికంగా హాజరుకావడం తప్పనిసరి అని సీబీఐ వాదించింది. ఈ వాదనతో ఏకీభవించిన న్యాయస్థానం, నవంబర్ 21లోగా వ్యక్తిగతంగా హాజరుకావాలని జగన్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలో, గడువుకు ఒకరోజు ముందే ఆయన కోర్టుకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల జగన్ కోర్టు అనుమతితో ఐరోపా పర్యటనకు వెళ్లారు. పర్యటన ముగిసిన వెంటనే వ్యక్తిగతంగా హాజరుకావాలని అప్పుడే కోర్టు స్పష్టం చేసింది. అయితే, ఆయన హాజరుకాకుండా మినహాయింపు కోరారు. సీబీఐ అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఆయన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. కాగా, అక్రమాస్తుల కేసులో జగన్ 2013 సెప్టెంబరు నుంచి బెయిల్‌పై బయట ఉన్న విషయం తెలిసిందే.

# ధనుంజయ్, కృష్ణమోహన్ రెడ్డిలపై సిఐడి కేసు

(మొదటి పేజి తరువాయి)

సీఐడీ వేసిన పిటిషన్‌ను బుధవారం ఏపీ హైకోర్టు విచారించింది. అందుకు పాక్షికంగా హైకోర్టు అనుమతించింది. నవంబర్ 26వ తేదీలోగా ఏసీబీ కోర్టు ముందు సరెండర్ కావాలని వారికి స్పష్టం చేసింది. రెగ్యులర్ బెయిల్ దాఖలు చేసుకొనేందుకు వారికి అనుమతి ఇచ్చింది. ప్రస్తుత ఉత్తర్వులతో సంబంధం లేకుండా మెరిట్స్ ఆధారంగా బెయిల్ పిటిషన్లపై విచారణ జరపాలని ఏసీబీ కోర్టుకు ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)తో విచారణ జరపాలని ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు రూ. 3500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు ఈ దర్యాప్తులో తెలింది. ఈ స్కాంలో భారీగా అరెస్టులు జరిగాయి. ఈ స్కాంలో భారీగా నగదు పొందిన కీలక సూత్రధారి రాజ్ కసిరెడ్డి.. హైదరాబాద్ తోపాటు వివిధ ప్రాంతాల్లో ఆస్తులు కూడబెట్టాడు. వాటిని సైతం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఇక ఈ విచారణలో అతడు వెల్లడించిన అంశాలు ఆధారంగా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో ఏ 31గా ధనుంజయ్ రెడ్డి, ఏ 32గా కృష్ణమోహన్ రెడ్డితోపాటు ఏ 33గా బాలాజీ గోవిందప్ప ఉన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో ఈ ముగ్గురికి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఏసీబీ కోర్టు జారీ చేసిన ఆ ఉత్తర్వులను రద్దు చేయాలంటూ ఏపీ హైకోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసింది.

## ఆధ్యాత్మిక వెలుగునిచ్చిన అరుదైన శక్తి బాబా

(మొదటి పేజి తరువాయి)

సత్యసాయి జన్మించడం ఎంతో ప్రత్యేకమైన విషయం అన్నారు పవన్ కల్యాణ్.. విదేశాల్లో కూడా సత్యసాయి ప్రభావం అపారంగా ఉంది. ఎన్నో దేశాల్లో అనేక మంది భక్తులను చూసాను. ఆయన చూపిన మానవతా మార్గం ప్రపంచ వ్యాప్తంగా మార్పును తీసుకువచ్చింది అని అన్నారు. సత్యసాయి బాబా ప్రజల ప్రాథమిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని సామాన్యుడికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో పని చేశారని పేర్కొన్నారు పవన్ కల్యాణ్.. జల్ జీవన్ మిషన్‌కు ముందుగానే ఆయనే ఆలోచించారు. నీటి కోసం ఎన్నో ఎడారులు తిరిగిన ప్రజలకు ఆశగా నిలిచారు. అలాంటి సేవా తత్పరత అరుదైనది అని పవన్ పేర్కొన్నారు.సచిన్ టెండూల్కర్, ఐఏఎస్‌లు, శాస్త్రవేత్తలు, ప్రపంచ నాయకులు సహా వేలాది మంది సత్యసాయి సేవా సిద్దాంతం, ఆధ్యాత్మికత, మానవతా మార్గం ప్రభావంతో మారిపోయారని పవన్ చెప్పారు.సత్యసాయి బోధనలు కాలాతీతం. ప్రేమ, సేవ, దయ?ఇవి ఆయన సందేశం అని గుర్తు చేశారు పవన్ కల్యాణ్? ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తాం అని ప్రకటించారు.. ఇది కేవలం వేడుక కాదు.. ఒక మహనీయుని భావజాలాన్ని తరువాతి తరాలకు అందించే సంకల్పం' అని పవన్ కల్యాణ్ అన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం20 నవంబర్ 2025

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్రాన్ని హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి

## -రాష్ట్ర ఆర్థిక శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్

**జిల్లాలోని 2,06,052 మంది రైతులకు అన్నదాత-సుఖీభవ, పిఎం కిసాన్ పథకం ద్వారా రూ.139.71కోట్ల లబ్ధి**

**మిశ్రమ, అంతర పంటల మీద రైతులు దృష్టి సారించాలిపంట మార్పిడి విధానాలను పాటించి ఎక్కువ దిగుబడి పొందాలి**

**నీటి వాడకాన్ని తగ్గించి భూసాంద్రతను పెంచాలి : జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

**బేతంచెర్ల మండల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు: డోన్ శాసనసభ్యులు జయ సూర్య ప్రకాశ్ రెడ్డి**













**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 19:**
రైతుల సంక్షేమమే ప్రభుత్వ చేయమని రైతుల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం, పెళ్లిమర్రి మండలంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 2025 26 సంవత్సరానికి సంబంధించి రెండవ విడత రైతులకు ఖరీఫ్ కు చేయూతగా అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం, యంబాయి గ్రామంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ జిల్లా స్థాయి కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, డోంట్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర్ యాదవ్, వ్యవసాయ శాఖ ఏడిఏ వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ..... రైతు బాగుంటే రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందని ఈ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమం కోసం విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు.

యంభాయ్ గ్రామంలో హార్టికల్చర్ ఎక్కువగా ఉందని ఈ ప్రాంతం మొత్తం గ్రీనరీ తో నిండి ఉంది. యంభాయ్ గ్రామం లాగా ప్రతి గ్రామం కూడా హార్టికల్చర్ వైపు వెళ్లాలని ఈ ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. 1994 సంవత్సరం నుంచి తాను రాజకీయాల్లో ఉన్నాను అప్పటినుంచి ఇప్పటివరకు కొంతమంది ముఖ్యమంత్రులు కొంతవరకు పని చేశారని కేవలం గత ఐదు సంవత్సరాల నుంచి మాత్రమే రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు.

నేడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఉన్నటువంటి మంత్రులు ఎమ్మెల్యేలు అందరూ రాష్ట్రానికి మొదటి కూలీలుగా పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అధికారమనేది ప్రజలకు పని చేయడానికి ఒక సాధనంగా ఉపయోగించుకోవాలి తప్ప అహంకారాన్ని పదిమందికి చూపించడానికి కాదని మేము నమ్ముతామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఉదయం లేచినప్పటి నుంచి ప్రజల గురించి ఆలోచిస్తూ నిత్యం జిల్లాల పర్యటనలు చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుని వారి అభివృద్ధికి ముందుకు వెళుతుంటారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎక్కువ పని చేయాలనేది ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

మీరు వేసిన ఒక ఓటుతో మీరే కాదు మీ పిల్లల భవిష్యత్తు కూడా మార్చేందుకు మేము పనిచేస్తున్నామన్నారు.నేను ఒక ఆర్థిక శాఖ మంత్రిగా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి పేద మహిళలే ఆదర్శంగా తీసుకొని వారి అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతూ ముందుకు వెళుతున్నానన్నారు. ప్రతి కుటుంబంలో మహిళ ఎంత బాధ పడుతుందో కష్టపడుతూ కుటుంబాన్ని నడుపుతుందని ఈ ప్రభుత్వంలో ఉన్న మాకు తెలుసు అని మహిళల కష్టాన్ని తగ్గించడానికి మేము నిరంతరం పనిచేస్తున్నామన్నారు.గతంలో ఎంతోమంది నాయకులను చూడడం జరిగిందని కానీ రాష్ట్ర భవిష్యత్తును కాపాడే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. మన భవిష్యత్తుని మన పిల్లల భవిష్యత్తును కాపాడే నాయకుడు చంద్రబాబు అని 75 సంవత్సరాలు వచ్చిన ఆయన 24 గంటలు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దాలనే తపనతో ముందుకు వెళుతున్నారన్నారు. చంద్రబాబు నాయుడు 1999 సంవత్సరంలో మైక్రోసాఫ్ట్ అనే కంపెనీని హైదరాబాద్ కు తీసుకువచ్చి హైటెక్ సిటీ కడితే అప్పుడు కొంతమంది నాయకులు హేళన చేశారని

నేడు ఇంటర్నెట్ వచ్చిందానికి వేలకు వేలమంది నిరుద్యోగులకు ప్రపంచవ్యాప్తంగా సాఫ్ట్వేర్ ఉద్యోగాలు వచ్చాయన్నారు. అంతకుముందు ఏం ఉద్యోగం చేయాలో కూడా తెలియని మన పిల్లలకు నేడు 140 దేశాలలో మన ఆంధ్రప్రదేశ్ పిల్లలు ఉద్యోగాలు చేస్తున్నారంటే అది చంద్రబాబు నాయుడు గారి చలవేనన్నారు. గతంలో కంపెనీలు ఏవి రాష్ట్రానికి వచ్చేవి కావని నేడు చంద్రబాబు నాయుడు గారి కృషితో ఎన్నో కంపెనీలు రాష్ట్రానికి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు.

కర్నూలు జిల్లాను హార్టికల్చర్ హబ్ గా చేయడం జరుగుతుందని ఇందుకోసం రిలయన్స్ లాంటి కంపెనీ ఆసక్తి చూపుతూ చూపుతూ ఉందన్నారు.

గతంలో రైతులకు ఎటువంటి సబ్సిడీలు లేవని నేడు సబ్సిడీతో రైతులకు అవసరమైన డ్రిప్ పరికరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడత రైతులకు డబ్బులు వేయడం జరిగిందని నేడు రెండో విడతగా డబ్బులు వేయడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా 65 లక్షల మంది పిల్లలకు ఈ పథకం వర్తింపజేయడం జరిగిందన్నారు.

గతంలో ఈ పథకం ద్వారా 42 లక్షల మందికి ఇస్తే మేము 65 లక్షల మందికి తల్లికి వందనం పథకం అమలు చేయడం జరిగిందన్నారు.

దీపం పథకం ద్వారా లబ్ధిదారులకు నేరుగా సిలిండర్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకునేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.

ఇలా చెప్పిన ప్రతి మాటను ఎలా నిలబెట్టుకోవాలి అనే తపనతో ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు.

అమరావతి నిర్మాణాన్ని అద్భుతంగా నిర్మిస్తున్నామన్నారు. పోలవరం పనులు చేస్తున్నాం రాయలసీమ బాగుపడాలంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుందన్నారు. రాబోయేలో రోజులలో ఈ రాయలసీమ ప్రాజెక్టులన్నింటినీ అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు.

మనకోసం మన పిల్లల కోసం పనిచేసేటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మరిన్ని కాలాలపాటు సీఎంగా ఉండేందుకు ఆయనను ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలన్నారు.

చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ గారి జోడి కలయికను ఇలాగే కొనసాగించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సహకారం ఉండటం వల్ల ఆస్పత్రిలో చేరినటువంటి ఆంధ్రప్రదేశ్ను ఇప్పుడిప్పుడే బయటికి తీసుకు రాగలుగుతున్నామన్నారు.

ప్రధానమంత్రి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత పరుగులు పెట్టిస్తామని చంద్రబాబు నాయుడు గారి నాయకత్వానికి మనమందరం సహాయ సహకారాలు ఇవ్వాలన్నారు.జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు చేయూతను అందించాలనే ధృడ సంకల్పంతో పాటు రైతులకు పెట్టుబడి సాయానికి ఇబ్బంది లేకుండా ఉండాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత-సుఖీభవ పథకం ద్వారా ద్వారా 14 వేలు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం ద్వారా 6 వేల రూపాయలు మొత్తంగా ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూపాయలను మూడ దఫాలుగా అందించడం జరుగుతోందన్నారు. మొదటి విడతలో జిల్లాలోని 2,06,052 మంది రైతులకు అన్నదాత-సుఖీభవ పథకం క్రింద 5 వేలు, పిఎం కిసాన్ పథకం క్రింద రూ.2 వేలు మొత్తంగా రూ.140.57 కోట్లు అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఇబ్బంది లేకుండా చేయూతను ఇవ్వడం జరుగుతోందన్నారు. జిల్లా ఎక్కువగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, ఖరీఫ్ లో 2.36 లక్షల హెక్టార్లలో ఎక్కువగా వరి, మొక్కజొన్న, మిరప, బెంగాల్ గ్రామ్, రెడ్ గ్రామ్ పండిస్తున్నారని, రబీలో 1.90 లక్షల హెక్టార్లలో వరి, మొక్కజొన్న, బెంగాల్ గ్రామ్, మిరప, పత్తి పంటలు పండిస్తున్నామన్నారు. రాష్ట్రం మొత్తంలో 40 శాతం మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్నారన్నారు. రైతులు ఎక్కువగా మిశ్రమ పంటలు, అంతర పంటల మీద దృష్టి సారించాలన్నారు. పంట మార్పిడి విధానాలను పాటించడం ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గి దిగుబడి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఒకే పంటను పలుమార్లు వేయడం ద్వారా భూసాంద్రత తగ్గి కార్బన్ కంటెంట్, భూమిలోని సూక్ష్మ పోషకాలు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తుందని తద్వారా భూసాంద్రత పెరిగి రైతులకు అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో లక్ష ఎకరాల వరకు ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అందుకు రైతులు అందరూ సహకారం అందించాలన్నారు.జిల్లాలో ఎక్కువ శాతం ఎరువులు పంట పెంపుదలకు వినియోగిస్తున్నారని, మొక్కజొన్న పంటకు ఎనిమిది నుండి పది బస్తాల యూరియా వాడుతున్నారని, వరి పంటకు ఆరు నుండి ఏడు బస్తాల యూరియా వినియోగిస్తున్నారని, అదేవిధంగా హార్టికల్చర్ పంటల కోసం కూడా ఎక్కువ శాతం యూరియా వినియోగిస్తున్నారని యూరియా వాడకాన్ని కూడా తగ్గించాలని కలెక్టర్ రైతులకు సూచించారు. అదేవిధంగా నీటి వాడకాన్ని కూడా అవసరం మేరకు మాత్రమే వినియోగించాలన్నారు. రైతులు ఒకేసారి ఎకరాల్లో పంటలు వేయడం ద్వారా తక్కువ గిట్టుబాటు ధర వచ్చే అవకాశం ఉంటుందని అలా కాకుండా తక్కువ ఎకరాల్లో మిశ్రమ పంటలు వేయడం ద్వారా అధిక ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంకేతికతను కూడా వ్యవసాయానికి జోడిస్తూ ఏ సమయంలో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని, ఏ సమయంలో ఎంత పంట వేయాలి, భూమికి ఎంత నీరు అవసరం, వాతావరణంలో తేమశాతం ఎంత ఉంది అనే వివరాలను కూడా రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించడం జరుగుతోందన్నారు. వ్యవసాయ అధికారులు తెలిపే మెలకువలు పాటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సాంకేతికతను పాటించడం ద్వారా లాభసాటి వ్యవసాయం చేసే ఆస్కారం ఉంటుందన్నారు. అన్నదాత-సుఖీభవ, పీఎం కిసాన్ పథకానికి సంబంధించి ఇంకా 2,200 మంది లబ్ధిదారులు ఆధార్, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబరు అనుసంధానం అవ్వలేదని వారి వివరాలను కూడా సరిచేసి వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న ఆర్థిక చేయూతను అందజేసేలా కృషి చేయడం జరిగిందన్నారు. ఇంకా ఏ రైతుకైనా సదరు నగదు జమ కాని ఎడల రైతులు ఇబ్బంది పడకుండా రైతు సేవా కేంద్రాలను సంప్రదించిన ఎడల వారికి సదరు నగదు జమ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా రాయితీ పథకాలకు సంబంధించిన వివరాలు కూడా రైతులు తెలుసుకోవడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను కూడా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గ్రామస్తులకు తెలిపారు.డోన్ శాసనసభ్యులు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తాను రాజకీయాలకు రాకముందే రైతునని, రైతుల కష్టాలు కూడా తనకు చాలా బాగా తెలుసని తాను కూడా మామిడి, చీనీ పంటలు వేయడం ద్వారా తనకు రైతుల కష్టాలు బాగా తెలుసన్నారు. డోన్ కొండ ప్రాంతమని నీటి కొరత ఎక్కువగా ఉంటోందని, ఎక్కువ శాతం వర్షాధారం మీదనే రైతులు ఆధారపడాల్సి ఉంటుందని, అందుకు గాను గోరుకల్లు రిజర్వాయర్ నుండి 2 నుండి 3 టిఎంసి నీరు అందజేయడం వల్ల నియోజకవర్గానికి నీటి సమస్య ఉండదన్నారు. మార్చి మాసం పూర్తి అయ్యేనాటికి ప్రతి ఇంటికి అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాలకు సంబంధించి డోన్ నియోజకవర్గం లోని 35011 మంది రైతులకు 23.63 కోట్ల రూపాయల మెగా చెక్కును మంత్రి ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు.



### 1) రైతులను ఆదుకున్న కృషివలుడు రాష్ట్ర ముఖ్యమంత్రి.

#### పి సుందరమ్మ, రైతు



బేతంచెర్ల మండలం యంబాయ గ్రామానికి చెందిన పి సుందరమ్మ తనకున్న ఎకరా పొలంలో వరి పండిస్తూ ఎంతో లబ్ధి పొందుతున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు అమలు చేస్తూ రైతులకు అందజేస్తున్న అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం తనకి ఎంతగానో ఉపయోగపడిందని ఈ ప్రభుత్వానికి పది కాలాల పాటు రుణపడి ఉంటానని ఆమె తెలిపారు.

### 2) అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ అందడం చాలా సంతోషం.

బేతంచర్ల మండలం, ఎం భాయ్ గ్రామానికి చెందిన షేక్ శుభాన్ భాషాతనకున్న 6 ఎకరాల భూమిలో వివిధ రకాల పంట పొలాలను పండిస్తూ లబ్ధి పొందుతున్నానని తెలిపారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక తోడ్పాటు మధ్యతరగతి రైతులకు ఎంతో చేయూతగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల ద్వారా ఎంతో లబ్ధి పొందడం జరుగుతోందన్నారు.

### 3.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న సబ్సిడీ రైతులకు చాలా సహాయకంగా ఉంటుంది : హరి ప్రసాద్, రైతు



బేతంచెర్ల మండలం, ఎంబాయి గ్రామానికి చెందిన హరి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న సబ్సిడీ నగదు రైతులకు ఎంతో సహాయకరంగా ఉంటుందన్నారు. తనకున్న కొంత భూమిలో అరటి, మొక్కజొన్న పంటలు వేయడం జరిగిందన్నారు. ఈ నగదు ద్వారా పంటలకు అవసరమైన ఎరువులు, యూరియా, విత్తనాలు కొనుగోలు చేసుకుని లబ్ధి పొందుతున్నామన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న తల్లికి వందనం కార్యక్రమం ద్వారా తన ఇద్దరు పిల్లలకు తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పథకం కింద తన తండ్రికి వృద్ధాప్య పెన్షన్ కూడా అందుకున్నామని సంతోషం వ్యక్తం చేశారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగడమే మా లక్ష్యం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 19:**
పేదింటి మహిళలు ఆర్థికంగా భలోపేతం కావడమే శిల్పా సహకార్ బ్యాంక్ లక్ష్యం అని పేర్కొన్న బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి
పేదింటి మహిళలు ఆర్థికంగా భలోపేతం కావడమే శిల్పా సహకార్ బ్యాంక్ లక్ష్యం అని బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణం వివేకానంద ఆడిటోరియంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ఆధ్వర్యంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ రామాంజనేయులు, గౌరవ ఆహ్వానితులు జిల్లా అధికారులు టి రుక్సానా బేగం శ్రీ జే రాములు, సౌజన్య బి శ్రీనివాసులు భాస్కర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నరసింహారెడ్డి , శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, లక్ష్మీనారాయణ మరియు మహిళలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి మాట్లాడుతూ...నేడు 72వ అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. 15 సంవత్సరాల క్రితం నంద్యాలలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పేదింటి మహిళలను ఆర్థికంగా భలోపేతం చేయాలన్న ఉద్దేశంతో శిల్పా మహిళా సహకార బ్యాంక్ ను స్థాపించారని, నేడు దినదినాభివృద్ధి సాధించి 13వేల మంది మహిళా ఖాతాధారులు, 26కోట్ల రుణాలను పొందడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో లక్షమంది ఖాతాదారులతో 200 కోట్ల రూపాయల రుణాలను



అందించేందుకు కృషిచేస్తామని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా భలోపేతం అయితే కుటుంబం, సమాజం, రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. మహిళా సాధికారతే శిల్పా కుటుంబం లక్ష్యంగా వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం అధికారులువివిధ ప్రయోజనకరమైన అంశాలను తెలియజేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా సహకార సంఘం అధికారులను ఘనంగా సన్మానించారు.

# మత్స్యకారుల దినోత్సవానికి మార్కెట్ ప్రసాద్ ప్రత్యేక ఆహ్వానం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ నవంబర్ 17:**
ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నవంబర్ 21న నిర్వహించనున్న నేపథ్యంలో మత్స్యకార బంధువుల సంక్షేమం కోసం కీలకంగా కృషి చేస్తున్న బెస్త సంఘం గౌరవ అధ్యక్షులు మార్కెట్ ప్రసాద్ న్యాయశాఖ మరియు మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మార్కెట్ ప్రసాద్ మాట్లాడుతూ.. మత్స్యకారుల జీవనోపాధి రక్షణ, వృత్తి ప్రోత్సాహం, హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలపై ఈ వేడుకలో విశదీకరణ అవసరమని మంత్రి కి తెలిపినట్లు వెల్లడించారు. మత్స్యకార వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లే విషయంలో కూడా మంత్రి ఫరూక్ పూర్తి సహకారం వ్యక్తం చేసినట్లు సమాచారం. రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి జి వెంకటరమణ, జిల్లా అధ్యక్షుడు వైవి సుబ్బయ్య, బొల్లవరం సొసైటీ ప్రసాద్, పాణ్యం సుబ్బరాయుడు తదితరులు ఈ కార్యక్రమ ఆహ్వాన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారుల అభివృద్ధికి మరిన్ని సంక్షేమ చర్యలు చేపట్టాలని ఈ నాయకులు కోరారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జరుగనున్న



ఈ వేడుకను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు వేగవంతం అవుతున్నాయని మార్కెట్ ప్రసాద్ తెలిపారు. మత్స్యకారుల వృత్తి బలోపేతానికి అవసరమైన సమస్యలు, అభివృద్ధి చర్యలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై విస్తృత చర్చ జరగనుంది.

# ఖాదరభాదరలో సంచార వైద్య శిబిరం.

**- ముందస్తు నిర్ధారణతోనే క్యాన్సర్ నివారణ సాధ్యం.**
**- ప్రభుత్వ వైద్యాధికారి ముకేశ్.**
**-ఇంటి వద్దే ఆరోగ్య పరీక్షలు చేయించుకునేలా ప్రజలకు సూచనలు.**
**- బ్రెస్ట్, సర్వైకల్, నోటి క్యాన్సర్‌తో పాటు బీపీ-షుగర్-హీమోగ్లోబిన్ పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన.**
**- సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి , ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో గ్రామస్తులకు వైద్య సేవలు.**

**ఆంధ్ర ప్రగతిశిరివెళ్ళ నవంబర్ 19:** మండల పరిధిలోని మజరా గ్రామమైన ఖాదరభాదర గ్రామంలో బుధవారం నిర్వహించిన సంచార వైద్య శిబిరం ప్రజల్లో మంచి స్పందనను రాబట్టింది. ఈ సందర్భంగా వైద్యాధికారి ముకేశ్ గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తూ మాట్లాడుతూ...



ముందస్తు నిర్ధారణ పరీక్షలు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ప్రథమ రక్షక వలయమని పేర్కొన్నారు.
క్యాన్సర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఇంటిలోనూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు. బ్రెస్ట్ క్యాన్సర్ , సర్వైకల్ క్యాన్సర్ , నోటి క్యాన్సర్ తో పాటు బీ.పీ , షుగర్ , హీమోగ్లోబిన్ వంటి సాధారణ పరీక్షలను కూడా ఆరోగ్య సిబ్బందిచే ఇంటి వద్దే నిర్వహించుకునే అవకాశం అందుబాటులో ఉందని గ్రామస్తులకు వివరించారు. మొదటి దశలోనే క్యాన్సర్ గుర్తిస్తే చికిత్స విజయావకాశాలు గణనీయంగా పెరుగుతాయని గుర్తు చేశారు. గ్రామస్థులు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా , ప్రభుత్వ ఆరోగ్య సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని డాక్టర్ ముకేశ్ సూచించారు. అలాగే మహిళలు నిర్బంధంగా సకాలంలో స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని , పురుషులు కూడా నోటి క్యాన్సర్ వంటి వ్యాధులకు దారితీసే అలవాట్లను మానుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సంచార శిబిరంలో సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి , ఆరోగ్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు పాల్గొని గ్రామ ప్రజలకు వివిధ పరీక్షలు నిర్వహించారు.
శిబిరాన్ని గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఉపయోగించుకున్నట్లు వారు తెలిపారు.

# కలెక్టర్ ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేయాలి.

**బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి కూలిపోతున్న బ్రిడ్జి మరమత్తు పనులను పూర్తి చేయకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం .!**

**ఆంధ్ర ప్రగతి అందాల నవంబర్ 19:**
నంద్యాల పట్టణంలోనికుందూ నది బ్రిడ్జిపై ఉన్న బ్రిడ్జిని మరమ్మత్తులు చేపించడంలో కలెక్టర్ ఆదేశాలను లెక్కచేయని మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేయాలని. నూతన బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి పాత్ కృంగిపోతున్న పాత బ్రిడ్జి మరమత్తు పనులను త్వరగా పూర్తి చేయకపోతే మున్సిపల్ కార్యాలయం ముట్టడి స్తామని సిపిఐ జిల్లా కార్యదర్శిఎన్. రంగనాయుడు. మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. పట్టణంలోని కుందూ నది పైన ఉన్న పాడైపోయిన బ్రిడ్జి నిర్మాణాన్ని సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూముని శ్రీనివాసులలోసిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూముని శ్రీనివాసులు ఆధ్వర్యంలో పరిశీలించిన సిపిఐ ప్రతినిధి బృందం. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్ రంగనాయుడు జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్.బాబా ఫక్రుద్దీన్. ఏఐఎస్ఎఫ్ పూర్వ జాతీయ అధ్యక్షుడు పి మురళీధర్. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నా గరాముడు. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి. బి శ్రీనివాసులు. నందమూరి నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి హుస్సేన్నా. చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి. రామ్మోహన్. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు. శశిధర్ రెడ్డి. పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు. మాట్లాడుతూ..
నంద్యాల పట్టణం నుండి నందమూరి నగర్. మునగాల పులిమద్ది అడ్డరోడుగా గడివేముల. నందికొట్కూరు కు పోయేందుకు కుందూ నది బ్రిడ్జిపై నుండి రహదారి 1983లో ఎన్టీ రామారావు ప్రభుత్వ హయాంలో బ్రిడ్జి



నిర్మాణం జరిగిందని నాటి నుండి దశాబ్దాలు గడుస్తున్న ఆ బ్రిడ్జి కుంగిపోయే దశ లో ఉన్న ప్రభుత్వాలు మారుతున్న ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యపలి తంగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న మాదిరిగానే బ్రిడ్జి నిర్మాణం ఉందని విమర్శించారు.
పట్టణానికి చెందిన ఏ పార్టీ అధికారం ఉంటే ఆ పార్టీ అధికార పార్టీ నాయకులు కుందూ నది బ్రిడ్జి నిర్మాణం పై అనేక హామీలు గుప్పించి ఏ హామీని కూడా నెరవేర్చలేక పోతున్నారని శిల్పా మోహన్ రెడ్డి హయాంలో నూతన బ్రిడ్జి నిర్మిస్తామని అది మధ్యలోనే ఆపివేయడం జరిగిందని గత ప్రభుత్వ హయాంలో నేటి అధికార పార్టీ నాయకులు ఆ బ్రిడ్జి వద్దకు పోయి ఫోటోలకు ఫోజులిచ్చి మా పార్టీ అధికారంలో వస్తే పూర్తి చేస్తామని చెప్పిన నాయకులు కనపడలేదని కనపడలేదనిమొన్న వచ్చిన వరదలకు జిల్లా కలెక్టర్ గారు సందర్శించి కృంగిపోతున్న బ్రిడ్జిని పరిశీలించి మరమ్మత్తులు చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలిస్తే మున్సిపల్ అధికారులు నిధులు లేవని చేతులెత్తేయడమైన దుర్మార్గమని మున్సిపాల్ కి రావాల్సిన ఆదాయం అంతా కాంట్రాక్టర్ పబ్బతి వేణుకి పోతే ప్రభుత్వ నిధులు ఎక్కువ ఉంటాయని అన్నారు ఇప్పటికైనా అధికారులు నూతన బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి కృంగిపోతున్న బ్రిడ్జి మరమ్మత్తులు త్వరగా చేపట్టాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం చేస్తామని హెచ్చరించారు.

# నంద్యాలలో నవంబర్ 30 న బకించంద్ర చటర్జీ ఓపెన్ చెస్ టోర్నమెంట్.

**వందేమాతరం గీతం 150 సంవత్సరాల ఉత్సవాలు.**

**నంద్యాల, కర్నూలు, కడప, అనంతపురం, ప్రకాశం జిల్లాల క్రీడాకారులు పాల్గొనవచ్చు**

**వేదిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియం.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 19:**
ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ నిర్వహణలో, బకించంద్ర చటర్జీ వందేమాతరం గీతం వ్రాసి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని, నంద్యాల, కర్నూలు, కడప, అనంతపురం, ప్రకాశం జిల్లాల స్థాయిలో ఈనెల 30 వ తేదీ, ఆదివారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో బకించంద్ర చటర్జీ ఓపెన్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. టోర్నమెంట్ వివరాలను నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి కృష్ణ, రామ సుబ్బారెడ్డి లు ఒక ప్రకటనలో తెలిపారు.



**ఐదు జిల్లాల ఓపెన్ చెస్ టోర్నమెంట్ కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి కృష్ణ, రామసుబ్బారెడ్డి**

టోర్నమెంట్ లో పోటీలను ఫీడే నిబంధనలకు అనుగుణంగా స్విస్ రౌండ్ పద్ధతిలో జరుగుతాయని తెలిపారు.విజేతలకు నగదు బహుమతులతో పాటు, ట్రోఫీలు,పతకాలు ప్రదానం చేస్తారు. పాల్గొనదలచిన వారు ఈనెల 27వ తేదీ లోపు www.apchess.org వెబ్సైట్ ద్వారా ఎంట్రీలు నమోదు చేసుకోవాలి. ఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్:9010451585.పవన్ కళ్యాణ్ రెడ్డి టోర్నమెంట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తారు.

# 2 కోట్ల 84 లక్షల నిధులు విడుదల.



**ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 19:**
అన్నదాత సుఖీభవబి పీఎం కిసాన్ 2 వ విడత మహానంది మండలానికి సంబంధించి రెండు కోట్ల 24 లక్షల రూపాయలు విడుదల అయినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి బుధవారం పేర్కొన్నారు. మండల అధ్యక్షురాలు యశస్విని ఆధ్వర్యంలో మహాందిలోని ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్ నందు అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధులు విడుదల పై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మహానంది మండలంలోని వివిధ గ్రామాల నుండి 4,200 మంది రైతులు లబ్ది పొందనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 5, 000 కేంద్రం 2,000 రైతుల ఖాతాల్లోజమచేయడంజరిగిందన్నారు. దాదాపు 500 మంది కౌలు రైతులు మహానంది మండలంలో ఉన్నారని వారికి ప్రస్తుతం ఈ నిధులు వర్తించవని, ప్రభుత్వం ప్రత్యేకంగా వారికి నిధులు విడుదల చేసే అవకాశం ఉందని తెలిపారు. సాధారణంగా కౌలు రైతులకు స్వతహాగా ఒక్క సెంటు భూమి కూడా ఉండకుండా ఉండాలని అలాంటి వారు మాత్రమే కౌలు రైతులుగా గుర్తింపు పొందుతారని గుర్తింపు కార్డులు వారికి మాత్రమే జారీ చేసే అవకాశం ఉందన్నారు. దాదాపు 80 శాతం మంది రైతులు తమ పొలాలను కౌలుకు తీసుకున్న వారికి ఎలాంటి పట్టాదారు పాసుపుస్తకం, వారి యొక్క ఆధార్ కార్డు వివరాలు, కౌలుకు తీసుకున్నట్లు రాతపూర్వకంగా రాయించి ఇవ్వకపోవడం వల్ల కౌలుకు తీసుకున్న వ్యక్తులు కౌలు గుర్తింపు కార్డులను పొందలేకపోయారని అందువల్ల వారు ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తీవ్రంగానష్టపోతున్నారన్నారు. కేవలం 20 శాతం మంది మాత్రమే కౌలు రైతులుగా గుర్తింపు కార్డులు పొంది ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రమాదేవి, టిడిపి నాయకులు మసీదుపురం గ్రామానికి చెందిన మౌలీశ్వర రెడ్డి, గాజులపల్లెకు చెందిన మహేశ్వర్ రెడ్డి, గాజుల పల్లెకు చెందిన శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యుడు రఘునాథ శర్మ, మండల టిడిపి అధ్యక్షుడు కంచర్ల శివ, తిమ్మాపురం గ్రామానికి చెందిన ఉల్లి మధు, గాజులపల్లి ఆర్ఎస్ గ్రామానికి చెందిన శ్రీనివాసులు జనసేన నాయకులు మా రెడ్డి రామయ్య, మా రెడ్డి సుబ్రమణ్యం వివిధ గ్రామాలకు చెందిన టిడిపి జనసేన, బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరున యువతకు గాలం.. డబ్బు వసూళ్లు.

**ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 19:** మహానంది మండలంలో ఒక వ్యక్తి ఉద్యోగాల పేరున యువతకు గాలం వేసి.. డబ్బు వసూళ్లు చేసుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం. మహానందికి చెందిన ఆ వ్యక్తి తిమ్మాపురం, మహానంది, ఎం సి ఫారం, సిరివెళ్ల మండలంలోని కోటకొండ, బండి ఆత్మకూరు మండలంలోని ఈర్నపాడు తదితర గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువకుల నుండి ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి అందిన కాడికి డబ్బులు వసూలు చేసుకుని పరార్ అయినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. దాదాపు ఒకటిన్నర సంవత్సరం క్రితం ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది. పలువురు నిరుద్యోగులు ఒకరికి తెలియకుండా ఒకరు డబ్బులు చెల్లించి మోసపోయినట్లు సమాచారం. ఉద్యోగాల కోసం యువత తల్లిదండ్రులపై ఒత్తిడి తేవడంతో అప్పులు చేసి తమ బిడ్డలకు ఉద్యోగాలు వస్తాయని ఆశలతో కేటుగానికి డబ్బులు చెల్లించి మోసపోయామని గ్రహించి బయటికి చెప్పుకోలేక, అప్పుల వాళ్ళకు అప్పులు చెల్లించలేక తీవ్ర మనోవేదన అనుభవిస్తున్నట్లు తెలుస్తుంది. ఒకరిద్దరికి మాత్రం కొంత డబ్బులు చెల్లించిన కేటుగాడు మిగతా వారికి పంగనామాలు పెట్టి తిరుపతిలో రహస్యంగా ఒక వైద్యశాలలో పనిచేస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. గతంలో నంద్యాలలోని ఒక మెడికల్ స్టోర్ నందు పనిచేస్తూ ప్రభుత్వ వైద్యశాలలనందు ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగ యువతను ప్రలోభ పెట్టి డబ్బులు వసూలు చేసుకుని పరారై తిరుపతిలో మకాం పెట్టినట్లు తెలుస్తుంది. దీనిని గుర్తించి మోసపోయిన యువత మహానంది మండలంలోని ఆ కేటుగాడు పెళ్లి చేసుకున్న గ్రామంలో కూడా అతగాడి కోసం అన్వేషణ చేసిన ఆశించిన ఫలితం వారికి దక్కలేదని తెలిసింది. ఆ కేటుగాడి సోదరుడిని కూడా పలుమార్లు కలిసినా స్పందన లేదని నిరుద్యోగ యువకులు ఆరోపిస్తున్నట్టు తెలుస్తుంది. కొందరు ధైర్యం చేసి పోలీసులను ఆశ్రయించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. ఒకరిద్దరికి ఒత్తిడి చేయడంతో బాండ్లు మరియు చెక్కులు రాసి ఇచ్చినట్లు సమాచారం. చెక్కులు తీసుకొని బ్యాంకు వద్దకు వెళ్లగా ఖాతాలో నగదు నిల్వలు లేవని బ్యాంకు అధికారులు స్పష్టం చేసినట్టు సమాచారం. ఆ కేటుగాడి వలలో ఎంతమంది నిరుద్యోగ యువకులు మోసపోయారు అనేది బహిర్గతం కావలసి ఉంది.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరుపుకోవాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 19:**
డిసెంబర్ 3 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను జరుపుకొనుటకు కర్నూలు, నంద్యాల జిల్లా లోనే దివ్యాంగుల నాయకులతో కర్నూలులోని దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో దివ్యాంగుల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి రయిస్ ఫాతిమా ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా దివ్యాంగుల సంఘాల నాయకులతో



సలహాలు, సూచనలు కార్యక్రమం గురించి చర్చించడం జరిగినది. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పైన దివ్యాంగుల సంఘాల నాయకులతో కలిసి అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమాకి వినతిపత్రం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల యువసేన అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు, డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ అధ్యక్షులు డిపి మస్తాన్ వలి, దివ్యాంగుల సాధికారత ఫోరం అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు కమతం వెంకటేష్, అందుల ఉద్యోగుల సంఘం నాయకులు అనిల్, మహేశ్వర్ రెడ్డి కర్నూలు జిల్లా శారీరక దివ్యాంగుల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మహేశ్వర రెడ్డి మరియు వివిధ మండలాల దివ్యాంగుల నాయకులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం20 నవంబర్ 2025

# అన్నదాత సుఖీభవ 2025 రెండో విడత నిధులు విడుదల.!

## జగన్ వంచనలతో మోసపోయిన రైతుకు.. కూటమి ప్రభుత్వంతో భరోసా.! రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.







**ఆంధ్ర ప్రగతి గోస్పాడు నవంబర్ 19:**
రైతు జీవితానికి నమ్మకంగా నిలిచింది చంద్రబాబు తెచ్చిన' అన్నదాత సుఖీభవ' పథకం అని , కానీ జగన్ హయాంలో రైతు సంక్షేమం కేవలం ఓటు రాజకీయాలకే పరిమితమైందని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగమైన అన్నదాత సుఖీభవ హామీని నెరవేర్చేందుకు 2025 ఆగస్టు 2 వ తేదిన తొలి విడుత నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు మరియు రెండో విడతగా ఈరోజు నవంబర్ 19వ తేదీన నిధులు విడుదల చేస్తున్నట్లు కూటమి ప్రభుత్వం ప్రకటించిందని. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి అన్నదాత సుఖీభవ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.20వేలు ఇస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు.ఈ సందర్భంగా గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ఈరోజు 19వ తేదీన 'అన్నదాత సుఖీభవ' పథకం అమలుకు కూటమి ప్రభుత్వం సంసిద్ధమైందని. ఇదే రోజు పీఎం కిసాన్ నిధులను కూడా కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుందని. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు స్వయంగా వైయస్సార్ జిల్లాలోని కమలాపురం నియోజకవర్గం నుంచే ఈ పథకాన్ని ప్రారంభించి, రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయనున్నారని. అభివృద్ధికి ప్రాంతీయ బేధం లేదని, రైతే దైవం అని చాటిచెప్పడానికి దీనిని ఎంచుకున్నారన్నారు.

### అన్నదాతకు డబుల్ ధమాకా రూ. 7 వేల సాయం

అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకాల రెండవ విడతగా 46,85,838 రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో రూ.3135 కోట్లు సొమ్మును ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. ఒక్కో రైతు ఖాతాలో కేంద్రం వాటా రూ.2 వేలు, రాష్ట్ర వాటా రూ.5 వేలు చొప్పున మొత్తం 7 వేలు జమ అవుతుందన్నారు. రెండు విడతల్లో కలిపి పిఎం కిసాన్- అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం రూ.6309.44 కోట్ల రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించిందన్నారు . రెండో విడతలో రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.2342.92 కోట్లు, కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ.792.09 కోట్లు రైతులకు చెల్లిస్తుందన్నారు. పిఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ కింద మొదటి విడతలో ఆగస్టు నెలలో రూ.3174 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఇది రైతు శ్రేయస్సు పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు.

### నంద్యాల నియోజకవర్గ వారీగా అన్నదాత సుఖీభవ
**- పీఎం కిసాన్ లబ్ధిదారుల వివరాలు**

గోస్పాడు మండలం కింద 5647 మంది అన్నదాత సుఖీభవ లబ్ధిదారులకు లబ్ధి పొందారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద 2.82 కోట్ల రూపాయలు , కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ కింద 0.99 కోట్ల రూపాయలు మొత్తం 3.81 కోట్ల రూపాయలు లబ్ధి పొందారని,
నంద్యాల మండలంలో 7306 మంది అన్నదాత సుఖీభవ లబ్ధిదారులకు లబ్ధి పొందారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద 3.65 కోట్ల రూపాయలు , కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ కింద 1.32 కోట్ల రూపాయలు మొత్తం 4.97 కోట్ల రూపాయలు లబ్ధి పొందారని,
నంద్యాల నియోజకవర్గ మొత్తం 12,953 మంది అన్నదాత సుఖీభవ లబ్ధిదారులకు లబ్ధి పొందారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద 6.48 కోట్ల రూపాయలు , కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ కింద 2.31 కోట్ల రూపాయలు మొత్తం 8.78 కోట్ల రూపాయలు లబ్ధి పొందారని.

### లోపాలపై ఉక్కుపాదం
**- వారసులకు న్యాయం**

గత ప్రభుత్వాల పాలనలో ఉన్న లోపాలను కూటమి ప్రభుత్వం సమూలంగా సరిచేస్తోందని. చనిపోయిన అర్హులైన రైతుల విషయంలో వారి వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి, పథకం వర్తించేలా చర్యలు తీసుకున్నామన్నారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లో ఇన్ యాక్టివ్గా ఉన్న ఖాతాలను కూడా వెంటనే యాక్టివేట్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు . అర్హత ఉన్న ఒక్క రైతు కూడా నష్టపోకూడదు అనేది కూటమి ప్రభుత్వ సంకల్పం అని మంత్రి ఫరూక్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టీడీపీ కన్వీనర్ తులసిశ్వర్ రెడ్డి, మార్ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, అగ్రికల్చర్ ఆఫీసర్ స్వప్నిక, జిల్లెల్ల గ్రామ టిడిపి అధ్యక్షులు సదా శివారెడ్డి, నీటి సంఘం చంద్రశేఖర్ రెడ్డి, నారాయణరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సుబ్బారావు, చిన్న వెంకటేశ్వర్లు, భూపాల్ రెడ్డి, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, ఓబుల్ రెడ్డి, వంటల గల భాస్కర్ రెడ్డి, హుస్సేన్, డీఈవో జనార్ధన్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, అస్మద్దీన్ , బాలిశ్వర్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ మిద్దె ఉసేని, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, అగ్రికల్చర్ ఆఫీసర్లు మరియు అధికారులు పెద్ద ఎత్తున రైతులు తదితరులు పాల్గొన్నారు.









# అంబేద్కర్ విగ్రహాన్ని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేయాలి.

## నంద్యాల మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించిన ఎస్ డి పి ఐ నాయకులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 19:**
మున్సిపల్ ఆవరణంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తానని ఎనిమిది నెలల క్రితం ఇచ్చిన హామీని ఇప్పటికీ అమలు చేయని మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ అని విమర్శించిన నాయకులు, విగ్రహం ఏర్పాటుకు ఎందుకు ఆటంకాలు ఎదురవుతున్నాయో ప్రజలకు వివరించాలని కోరిన ఎస్ డి పి ఐ నాయకులు,సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని వెంటనే నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేయాలని,నంద్యాల జిల్లా కలెక్టర్ మరియు నంద్యాల ఎమ్మెల్యే అంబేద్కర్ జయంతి సందర్భంగా 2025 ఏప్రిల్ 14వ తేదీన నంద్యాల మున్సిపల్ ఆవరణలో విగ్రహం ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించి వెంటనే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రజాసంఘాల డిమాండ్ మేరకు హామీ ఇవ్వడం జరిగింది. అయితే 8 నెలలు పూర్తికావస్తున్న ఇప్పటివరకు అక్కడ ఎటువంటి విగ్రహ పనులు మొదలు పెట్టకపోవడం చాలా బాధాకర విషయం అని తెలిపారు. ఎస్ డి పి ఐ అసెంబ్లీ అధ్యక్షులు వి. హనీఫ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అయినా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం పట్ల నంద్యాల ప్రభుత్వ యంత్రాంగం మరియు స్థానిక ఎమ్మెల్యే గారు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు కనిపిస్తుందని ఇది తగదని ఇప్పటికైనా మేల్కొని ప్రభుత్వ యంత్రాంగం మరియు స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,వెంటనే విగ్రహ ఏర్పాటు పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అత్తరు హుస్సేన్, మాజీద్ ఖాన్,సుహేల్, మన్నాన్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకుల తీవ్ర నిర్లక్ష్యంతో జగజ్జనని నగర్ ఫాతిమా నగర్ ప్రజలు పడుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం అందిస్తాం.!

## 06 వ వార్డులో రోడ్లు, డ్రైనేజీ కాల్వల నిర్మాణం చెప్పట్టి వార్డు ప్రజలకు అండగా ఉంటాం.

## నంద్యాల జిల్లా. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ నవంబర్ 19:**
నంద్యాల పట్టణం 06వ వార్డు జగజ్జనని నగర్, ఫాతిమా నగర్ ప్రాంతాల్లో ఏళ్ల తరబడిగా పరిష్కారం కాకుండా నెలకొన్న ప్రజాసమస్యలను పరిశీలించేందుకు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ వార్డు పర్యటనలో భాగంగా స్వయంగా చేరుకోవడంతో వార్డు ప్రజలు మరియు వార్డు నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ పర్యటనలో ఎన్ ఎండి ఫిరోజ్ టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి వార్డు మొత్తం కలియ తిరిగి ప్రజల ఆత్మీయంగా పలకరించి వారి నుండి నేరుగా సమస్యలను తెలుసుకున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల చెత్త కుప్పలు పెరిగిపోయాయని, డ్రైనేజీ కాల్వాల నిర్మాణం లేని కారణంగా రోడ్లపై మురికి నీరు ప్రవహించడం, ఖాళీ స్థలాలు వర్షపు నీరు చెత్తతో నిండిపోవడం, దోమల అధిక పెరుగుదలతో డెంగీ%-%మలేరియా వంటి వ్యాధులు విజృంభించడం, వీధి దీపాలు లేకపోవడంతో రాత్రులు వార్డు ప్రజలు పడుతున్న కష్టాలను ప్రజలు ఆవేదన ఫిరోజ్ కు వివరించారు. ఈ సందర్భంగా ఎన్ ఎండి ఫిరోజ్ ఈ సమస్యలన్నింటిని శ్రద్ధగా విని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు విద్యుత్ అధికారులు దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు.అదే విధంగా రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులను మంత్రి ఎన్ ఎండి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లి త్వరలో పనులు ప్రారంభించి శాశ్వత పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆయన సానుకూల స్పందనపై వార్డు ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ, తమ సమస్యలు త్వరలో పరిష్కారం కానున్నాయని నమ్మకం వ్యక్తం చేస్తూ ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు ఇంచార్జ్ పల్లె వెంకట సుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జ్ అజ్మీర్,మౌలానా అబ్దుల్ సలాం, గన్నీ అమీర్, సమద్, నసరూల్లా తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ లకు అండగా జాప్.

## ఘనంగా 33 వ స్థాపక దినోత్సవం.





**ఆంధ్ర ప్రగతి విజయవాడ , నవంబర్ 19:**
జర్నలిస్టులకు అండగా జర్నలిస్ట్స్ యూనియన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) ఉంటుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి. వి. ఎస్.ఆర్. పున్నం రాజు పేర్కొన్నారు. జాప్ 33వ వ్యవస్థాపన దినోత్సవ వేడుకల్లో భాగంగా బందర్ రోడ్డు ఆకాశవాణి ఎదురుగా ఉన్న విజయవాడ యూనియన్ ప్రధాన కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన జాప్ రాష్ట్ర నేతలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పున్నంరాజు మాట్లాడుతూ ,మాట్లాడుతూ యూనియన్ భాగస్వామ్యంతో విలేకరుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల జర్నలిస్టులను ఆదుకోవడానికి ముందుకు రావాలని కోరారు. ఎక్రిడిటేషన్ కమిటీలను త్వరగా ఏర్పాటు చేయడంతో పాటు పాత్రికేయుల భీమా సదుపాయాన్ని విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. జాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ అక్రిడేషన్ కమిటీలలో ఎప్పటినుంచో జాప్ కు ప్రాతినిధ్యం ఉందని చెప్పారు. అన్ని రకాలుగా నిరాదరణకు గురవుతున్న పాత్రికేయలను ఆదుకునేందుకు ప్రభుత్వం పాత్రికేయులకు పెన్షన్ పథకాన్ని కూడా వర్తింపజేయాలని కోరారు.
ప్రెస్ అకాడమీ అందర్నీ కలుపుకుపోవాలి.
రాష్ట్రంలో ప్రెస్ అకాడమీ ఒక యూనియన్ జేబు సంస్థలా పని చేయటాన్ని సమావేశం ఖండించింది. అన్ని యూనియన్లను కలుపుకొని పాత్రికేయులు అందరికీ సంక్షేమానికి పాటుపడాల్సిన ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ప్రెస్ అకాడమీ పాలక వర్గం కేవలం ఒక యూనియన్ కే వంత పాడటం విడ్డూరమని సమావేశం అభ్యంతరం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు దృష్టి సారించి దీనిని సరిదిద్దాలని కోరింది. జాప్ రాష్ట్ర కోశాధికారి ఏడుకొండలు, క్రమశిక్షణ కమిటీ చైర్మ న్ డి వెంక రెడ్డి , రాష్ట్ర నాయకులు అనిల్ కుమార్ రెడ్డి, వేణు,కర్నూలు జిల్లా జాప్ అధ్యక్షుల తుగ్గలి శ్రీనివాస్ గౌడ్,నంద్యాల జిల్లా జాప్ అధ్యక్షులు దేవేందర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాస వనభోజన మహోత్సవం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహణ

## ఉసిరి చెట్టు కింద వనభోజనం ఆరోగ్యకరం, శుభప్రదం -జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైమ్ నవంబర్ 19 ఆంధ్ర ప్రగతి**
కార్తీక మాసాన్ని పురస్కరించుకొని కర్నూలు జిల్లా పోలీసు శాఖ పరిపాలనా విభాగం ఉద్యోగులు బుధవారం మధ్యాహ్నం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో కార్తీక వనభోజన మహోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హాజరై ఉసిరి చెట్టు వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం పోలీసు మినిస్టిరియల్ సిబ్బందితో కలిసి ఉసిరి చెట్టు క్రింద వనభోజనం చేశారు.కార్తీక మాసంలో ఉసిరి చెట్టు కింద భోజనం చేస్తే శుభఫలితాలు కలుగుతాయని, ఇలాంటి కార్యక్రమాలు సిబ్బందిలో ఆత్మీయతను పెంపొందిస్తాయని ఎస్పీ తెలిపారు. కుటుంబసభ్యులతో కలిసి ప్రతి సంవత్సరం ఇలాంటి ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) జి. హుస్సేన్ పీరా, డీఐజీ కార్యాలయం మేనేజర్ రత్నప్రకాష్, కర్నూలు డిపిఓ ఎఓ విజయలక్ష్మి, ఎపిఎస్పీ 2వ బెటాలియన్ ఎఓ దేవి, సూపరింటెండెంట్లు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి.






**ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 19:** కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. బుధవారం మహానందిలోని ఎస్ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధికి సంబంధించి మహానంది మండలానికి 4,200 మంది రైతులకు రూ. 2 కోట్ల 84 లక్షల చెక్కు రైతులకు అందచేశారు. ఆమె మాట్లాడుతూ..అన్నదాత సుఖీభవ–పిఎం కిసాన్ పథకం కింద రెండవ విడతగా అర్హత ఉన్న ప్రతి రైతుకు రూ. 7,000 రైతులు అకౌంట్లో జమ అవుతాయని తెలిపారు. మూడు విడతల్లో మొత్తం రూ. 20,000 వేలు రైతుల అకౌంట్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహబూబ్ దౌలా, మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ కంచర్ల శివ,తెలుగుదేశం పార్టీ నాయకులు మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు,గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి,టిడిపి నాయకురాలు ఉమాదేవి, జనసేన మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య, శ్రీశైలం దేవస్థానం మాజీ ధర్మకర్త రవి స్వామి, హరి ప్రసాద్ రెడ్డి, టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.

**ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన.**

**విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు.**

**ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు.**

**గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు.**

**గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తాం**

**: మున్సిపల్ కమిషనర్**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 19:** ఎందరో మహానుభావుల త్యాగాలు ఈ గ్రంథాలయాలు శ్రీ పింగళి సూరన స్మారక శాఖ గ్రంథాలయము నంద్యాల వేదికగా బుధవారం58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నంద్యాల మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, కృష్ణదేవరాయలు ఆస్థాన కవి అష్టదిగ్గజ కవులలో ఒకరైన పింగళి సూరన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు కోలాట ప్రదర్శన, పద్యాలు, పాటలు, ప్రసంగాలు చేశారు. కవులు,సాహితీవేత్తలు,ఉపాధ్యాయులు కొప్పుల ప్రసాద్, నీలకంఠమాచారి, ఎం.డి.రఫీ, గ్రంథాలయాల పైన పలు కవితలు,ప్రసంగాలు చేశారు. గౌరవ అతిధిగా విచ్చేసిన శారద పీఠం విద్యాసంస్థ అభివృద్ధి కమిటీ సభ్యురాలు సి.వసుంధర దేవి ప్రసంగిస్తూ గ్రంథాలయాల పట్ల తనకు ఉన్న మక్కువను విద్యార్థిని విద్యార్థులతో పాలుపంచుకున్నారు. గ్రంథాలయ ఇంచార్జ్ శ్రీధర్ మాట్లాడుతూ నిత్యజీవితంలో పుస్తక పఠనము ప్రాముఖ్యత గురించి తెలిపారు. ముఖ్య అతిథిగా



విచ్చేసిన బండి శేషన్న మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాలు ఈ గ్రంథాలయాలని, గ్రంథాలయా లు విజ్ఞానం భాండాగారాలని, గ్రంథాలయాల మనుగడకు అవసరమగు గ్రంథాలయ సెస్సు నిధులను త్వరలోనే చెల్లిస్తామని తెలిపారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో చురుకుగా పాల్గొన్న, వివిధ పోటీల యందు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. తదుపరి కార్యక్రమంలో కవులకు,అతిథులకు సన్మానాలు చేశారు. వసుంధర కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరి చేత గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివలక్ష్మి, సునీత విజయభాస్కర్ రెడ్డి, గ్రంథాలయ పాఠకులు ప్రదీప్ కుమార్, తులసీనాథ్, సాగర్, ప్రియాంక, శైలజ,చాంద్ భాషా, శ్రీనివాసులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# వరి పంటను పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి గోస్పాడు నవంబర్ 19:**గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామ పర్యటనలో భాగంగా మండల పరిధిలోని వరి పంటను రైతులతో కలిసి పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ . అనంతరం వరి పంట సాగు, దిగుబడి, మరియు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల ఎదురవుతున్న ఇబ్బందులపై ఆయన రైతులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. పంట ఉత్పత్తి, నీటి సదుపాయం, మార్కెటింగ్, మరియు ఇతర అంశాలకు సంబంధించి రైతులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. "రైతులే దేశానికి వెన్నెముక. వారి కష్టం ఎంతో గొప్పదని. రైతులు తెలియజేసిన సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వాటిని త్వరలోనే యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తామని" ఆయన హామీ ఇచ్చారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సదాశివారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి, సుబ్బారావు, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హిడ్మాను చంపి..ఎన్కౌంటర్ అంటారా

## మావోయిస్టులపై దాడులను వెంటనే ఆపాలి

## సిపిఐ నేత కూనంనేని డిమాండ్



హైదరాబాద్, **నవంబర్ 19 ఆంధ్ర ప్రగతి**. మావోయిస్టు అగ్ర నేత హిడ్మాను చంపి.. దాన్ని ఎన్కౌంటర్గా చిత్రీకరిస్తున్నారని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. మావోయిస్టులపై జరుగుతున్న ఎన్కౌంటర్లను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ.. మావోయిస్టుల ఎన్కౌంటర్ల అంశంపై చర్చించేందుకు గురువారం నాడు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిడ్మా కోరితే ఆశ్రయం ఇచ్చే వాళ్లమని అన్నారు. అతన్ని తానే డీజీపీకి సరెండర్ చేయించేవాడిని అని పేర్కొన్నారు. హిడ్మాను చంపి ఎన్కౌంటర్ అని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి సమస్యలు తెలుసుకోవాలని కూనంనేని సూచించారు. ఇలా చంపడం సరికాదని.. అరెస్టు చేసి చట్టం ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే విచారణకు ఆదేశించాలని అన్నారు. దేవ్జీ కూడా పోలీసుల చెరలో ఉన్నట్లు తెలుస్తోందని.. అసలు పోలీసుల చెరలో ఎంతమంది ఉన్నారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 2026 మార్చి నాటికి మావోయిజం లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇదేమైనా యుద్ధమా అని ఆయన ప్రశ్నించారు. దండకారణ్యంలో విలువైన ఖనిజ సంపద కోసమే ప్రభుత్వం మావోయిస్టులను హతమారుస్తుందని ఆరోపించారు. ఏకపక్ష కాల్పులను కూడా బండి సంజయ్ ఎన్కౌంటర్గా చెప్పడం దారుణమని మండిపడ్డారు. హింసను వీడి, శాంతియుత పరిష్కారాల దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని సూచించారు.

# రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పాలన లేదు

## విశాఖ స్టీల్పై చంద్రబాబుకు అసహనం ఎందుకో

## మీడియా సమావేశంలో మండిపడ్డ వైకాపా నేత బొత్స



విజయనగరం, **నవంబర్ 19 ఆంధ్ర ప్రగతి** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని మండలి ప్రతిపక్ష నేత, వైసీపీ నాయకులు బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ..అన్నారు.. స్టీల్ ప్లాంట్పై మీ వైఖరేంటని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. అంత అసహనం దేనికి అన్నారు. ఇంతకీ, రాష్ట్రంలో ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా పని చేస్తుందా అనే అనుమానం వస్తుంది.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఇష్టారాజ్యంగా పాలన సాగిస్తున్నారు.. ఈ ప్రభుత్వ పాలనలో చట్టానికి గౌరవం లేదు.. వెంకటరెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి రోజంతా తిప్పి కోర్టులో పెట్టారు.. జడ్జి చీవాట్లు పెట్టి బెయిల్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, సీఐ సతీష్ కుమార్ పై తీవ్ర ఒత్తిడి తెచ్చారు అందుకే ఆత్మ హత్య చేసుకున్నాడు అని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఇది ప్రభుత్వ హత్యే అని నేను అంటున్నాను, వచ్చి నన్ను అరెస్టు చెయ్యండి అని సవాల్ విసిరారు. అధికారం ఉంటే మీ ఇష్టం వచ్చినట్టు చేస్తారా.. అన్ని రోజులు ఒకలానే ఉండవు అని చెప్పుకొచ్చారు. మా అభిప్రాయాలని నిర్మోహమాటంగా చెప్తాం, చెప్తూనే ఉంటాం.. ఇక, స్టీల్ ఎ÷–లాంట్ పై చంద్రబాబు వ్యాఖ్యలు బాధ్యతగా లేవు.. అంత అసహనం ఎందుకు..? అని ప్రశ్నించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శాసన మండలిలో తీర్మానం చెయ్యమంటే ప్రభుత్వం ఎందుకు ముందుకు రాలేదు..? అని అడిగారు. మా హయాంలో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం, మీరెందుకు అలా చెయ్యడం లేదన్నారు. అయితే, విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయి, అందుకే అడుగుతున్నాం, ప్రభుత్వం సమాధానం చెప్పాలని వైసీపీ నేత బొత్స సత్యనారాయణ అడిగారు.

# ఉద్దానంలో కిడ్నీ వ్యాధుల మూలాలపై పరిశోధన

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి, **నవంబర్ 19 ఆంధ్ర ప్రగతి** శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ వ్యాధుల మూలాలపై పరిశోధన చేసేందుకు ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మూడేళ్ల కాల వ్యవధిలో ఈ పరిశోధన పూర్తిచేసేందుకు.. 3 దశల్లో ఐసీఎంఆర్ రూ. 6.2 కోట్లను గ్రాంటు రూపంలో ఇస్తుందని ప్రకటించారు. శ్రీకాకుళం కిడ్నీ రీసెర్చ్ ప్రాజెక్ట్ పేరుతో ఈ పరిశోధన జరుగుతుందన్నారు. దీని ద్వారా ఒకటి.. రెండేళ్లలో కిడ్నీ వ్యాధుల బారినపడే వారిని గుర్తించి, ముందుగానే చికిత్స అందించేందుకు వీలుంటుందన్నారు. కిడ్నీ వ్యాధుల మూలాలు కనుగొనడం ద్వారా ఉద్దానం ప్రాంతంలో అవసరమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని మంత్రి వివరించారు. అతి త్వరలోనే పరిశోధన ప్రారంభమవుతుందని తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి, సీనియర్ నెఫ్రాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రవిరాజ్ మార్గదర్శకంలో ఆంధ్ర వైద్య కళాశాల ద్వారా నెఫ్రాలజీ హెచ్ఓడి ప్రొఫెసర్ ప్రసాద్ పంపిన ప్రతిపాదనలు పరిగణనలోనికి తీసుకుని పరిశోధనకు ఐసీఎంఆర్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఉద్దానంలో శాస్త్రీయ విధానంలో ర్యాండమ్గా తొలి విడతలో 5,500 మందిని ఎంపికచేసి వారికి రక్త, మూత్ర పరీక్షలు చేస్తారు. మూత్ర నమూనాలను ఆధునిక బయోమార్కర్స్ విధానంలో పరీక్షిస్తారు.

# ఇమాములు.. మౌజన్ల వేతనాలు నిలిపితే కఠిన చర్యలు

## మసీదు కమిటీ లను హెచ్చరించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్.




**నంద్యాల నవంబర్ 19 ఆంధ్ర ప్రగతి**

ఇమాములు,మౌజన్ల వేతనాలు నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్రంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న మసీదుల కమిటీలను రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హెచ్చరించారు. రాష్ట్రం లోని ఇమాములు, మౌజన్లకు పెండింగ్ వేతనాలకు సంబంధించి కూటమి ప్రభుత్వం రూ. 90 కోట్లు మొత్తాన్ని ఈనెల12వ తేదీన విడుదల చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈ నెల 11 వ తేదిన మైనార్టీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభికుల హర్షద్వానాల మధ్య హామీ ఇచ్చి 24 గంటల్లోపే ఇమాములు మౌజన్ల కు వేతనాల చెల్లింపుకు రూ. 90 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం జారీ చేసిందన్నారు. నిధులు విడుదల చేస్తూ జీవో జారీ అయిన రోజు రాత్రి నుంచే మసీదుల కమిటీల బ్యాంక్ అకౌంట్లకు ఇమాములు, మౌజన్ల జీతాల మొత్తాన్ని ఆన్ లైన్ ద్వారా నేరుగా బదిలీ చేసామన్నారు. రాష్ట్రంలో కొన్నిచోట్ల మసీదు కమిటీల అకౌంట్లో జమ అయిన మొత్తాన్ని ఇమాములు, మౌజన్లకు చెల్లించలేదన్న ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చాయని మంత్రి తెలిపారు. వెంటనే మసీదు కమిటీల ప్రతినిధులు వారి అకౌంట్లకు జమ అయిన వేతనాల మొత్తాన్ని వెంటనే తమ తమ పరిధిలోని ఇమాములు, మౌజన్ల కు చెల్లించాలని మంత్రి ఆదేశించారు. అలా చేయని పక్షంలో, మసీదుల కమిటీల పై ఫిర్యాదులు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కమిటీలను రద్దు చేయడానికి వెనుకాడబోమని మంత్రి ఫరూక్ ఘాటుగా హెచ్చరించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# రెండో టెస్టులో గిల్ ఆడతాడా?



భారత్, సౌత్ ఆఫ్రికా మధ్య రెండవ టెస్ట్ నవంబర్ 22న గౌహతిలో ప్రారంభం కానుంది. అంతకుముందు టీమిండియాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. ఈ టెస్టులో టీమ్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆడటం దాదాపుగా కష్టమని తెలుస్తోంది. కోల్‌కతా టెస్టు సందర్భంగా అతనికి నెక్ స్పాజమ్ వచ్చింది. దీని వల్ల గిల్ ఆసుపత్రిలో కూడా చేరాడు. తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ మధ్యలోనే రిటైర్డ్ హర్ట్ గా వెళ్లిపోయిన గిల్ రెండో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్‌కు దిగలేదు. ఇప్పుడు గిల్ నవంబర్ 18న ఈడెన్ గార్డెన్స్ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదు. కెప్టెన్ కోలుకోవడానికి ఇంకా 5 నుండి 7 రోజులు పట్టవచ్చని తెలుస్తోంది. గిల్ కోలుకుంటున్నాడని తెలిపిన బోర్డు.. రెండో టెస్టులో ఆడటంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుత సమాచారం ప్రకారం, శుభ్‌మన్ గిల్ జట్టుతో గౌహతికి వెళ్తాడు అని బీసీసీఐ తెలిపింది. కానీ జట్టుతో పాటు గౌహతికి వెళ్లినా కూడా రెండో టెస్టులో గిల్ ఆడకపోవచ్చు. తనకు ఇప్పుడు విశ్రాంతి అవసరం. రెండో టెస్టులో గిల్ ఆడటంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని బోర్డు పేర్కొంది. గిల్ ఆడకపోతే, రిషబ్ పంత్ రెండో టెస్టులో కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. టీమ్ మేనేజ్‌మెంట్ పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటుంది. అయితే భారత్ ప్లేయింగ్ %శ×%లో పెద్ద మార్పులు చేసేందుకు సిద్ధంగా ఉందని సంకేతాలు స్పష్టంగా ఉన్నాయి. యువ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని అధికారికంగా టెస్ట్ జట్టులోకి చేర్చుకుంది. ఈడెన్ గార్డెన్స్ టెస్టుకు ముందు నితీష్ ను రిలీజ్ చేసింది. తద్వారా అతను ఇండియా %గా% జట్టులో భాగం అయ్యాడు. గౌహతి టెస్టులో గిల్ అందుబాటులో ఉండటం అనుమానంగా మారడంతో సెలెక్టర్లు వెంటనే నితిష్ రెడ్డిని తిరిగి పిలిపించారు. నవంబర్ 18న జట్టు ప్రత్యామ్నాయ శిక్షణా శిబిరంలో నితిష్ రెడ్డి పాల్గొన్నాడు. అతడు జట్టులో చేరడంతో భారత్ ప్లేయింగ్ ఎలెవన్ లో మార్పులు చేయడం ఖాయం. గిల్ ఆడకపోతే నితీష్ రెడ్డికి నేరుగా ప్లేయింగ్ %శ×%లో అవకాశం లభిస్తుంది. సీనియర్లు సైతం ఇదే అభిప్రాయంతో ఉన్నారు. నితీష్ రెడ్డి తన టెస్ట్ కెరీర్‌లో 9 మ్యాచ్‌లు ఆడి 386 పరుగులు చేశాడు. ఇందులో ఒక అద్భుతమైన సెంచరీ ఉంది. అది కూడా ఆస్ట్రేలియాపై చేయడం విశేషం. బౌలింగ్‌లో 8 వికెట్లు తీశాడు. 2024లో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత ఈ తెలుగు తేజం నిరంతరం భారత క్రికెట్ జట్టు సెలక్షన్ కమిటీ ఫోకస్‌లో ఉన్నాడు. గిల్ అందుబాటులో లేకపోతే కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. లేనిపక్షంలో రాహుల్ కు తాత్కాలిక కెప్టెన్సీ బాధ్యత అప్పగించే అవకాశం లేకపోలేదు.

# భారత్‌కు ఘోర పరాజయం..!

• 2-1తో భారత్-ఏ జట్టు సిరీస్ కైవసం





సౌతాఫ్రికా-ఏతో అనధికార మూడు వన్డేల సిరీస్‌లో భారత్-ఏకు ఘోర పరాజయం ఎదురైంది. రాజ్‌కోట్ వేదికగా బుధవారం జరిగిన ఆఖరి మ్యాచ్‌లో తిలక్ వర్మ సారథ్యంలోని భారత్-ఏ జట్టు 72 పరుగుల తేడాతో చిత్తయ్యింది. ఈ మ్యాచ్‌లో ఓడినా ఈ సిరీస్‌ను భారత్-ఏ జట్టు 2-1తో కైవసం చేసుకుంది. ఆఖరి అనధికార వన్డేలో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లకు 325 పరుగుల భారీ స్కోర్ చేసింది. లుహాన్ డ్రీ ప్రిటోరియస్(98 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్స్‌లతో 123), రివల్డో మూన్‌సమీ(130 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్స్‌లతో 107) సెంచరీలతో రాణించారు. భారత్-ఏ బౌలర్లలో ఖలీల్ అహ్మద్, ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణా రెండేసి వికెట్లు తీసారు. అనంతరం భారత్ 49.1 ఓవర్లలో 252 పరుగులకు ఆలౌటైంది. ఆయుష్ బదోని(66 బంతుల్లో 8 ఫోర్లతో 66), ఇషాన్ కిషన్(67 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీలతో రాణించగా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. కెప్టెన్ తిలక్ వర్మ(11), అభిషేక్ శర్మ(11), రుతురాజ్ గైక్వాడ్(25) దారుణంగా విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లలో పీటర్(4/48) నాలుగు వికెట్లు తీయగా.. మోరెకి(2/56) రెండు వికెట్లు పడగొట్టాడు. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌కు సన్నాహకంగా ఈ మూడు అనధికార వన్డేలను నిర్వహించారు. ఈ టోర్నీలో రాణించిన ఆటగాళ్లకు భారత వన్డే జట్టులో చోటు దక్కే ఛాన్స్ ఉంది. ఈ సిరీస్‌లో రుతురాజ్ గైక్వాడ్ 117, 68 పరుగులతో రాణించాడు. అతనికి సౌతాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌లో అవకాశం దక్కవచ్చు. ఈ మూడు వన్డేల్లో తిలక్ వర్మ, అభిషేక్ శర్మ తీవ్రంగా నిరాశపర్చారు. నవంబర్ 30 నుంచి భారత్, సౌతాఫ్రికా మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. తొలి వన్డే రాంచీ వేదికగా జరగనుండగా.. రెండో వన్డే డిసెంబర్ 3న రాయ్‌పూర్, డిసెంబర్ 6న వైజాగ్ వేదికగా మూడో వన్డే జరగనుంది.

# కామెరాన్ గ్రీన్ పై కన్నేసిన సన్ రైజర్స్ హైదరాబాద్



సన్ రైజర్స్ హైదరాబాద్.. మినీ వేలంలో పోటీకి సిద్ధమైంది. కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కోరుతున్న ఆ ప్లేయర్ కోసం గట్టిగా పోటీ పడనుంది. ఐపీఎల్ ఫ్రాంచైజీలన్నీ కూడా తమ కోర్ టీంపై నమ్మకాన్ని ఉంచాయి. ముఖ్యంగా బెంచ్‌కే పరిమితమైన ప్లేయర్స్, నిలకడలేమి ఆటగాళ్లకు గుడ్ బై చెప్పేయడానికి సిద్ధమయ్యాయి. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ విషయానికొస్తే.. ట్రావిస్ హెడ్‌ను ముంబై టీంకు ట్రేడ్ చేసి.. రోహిత్ శర్మను తీసుకుంటుందని.. అలాగే హెన్రిచ్ క్లాసెన్‌ను వేలంలోకి వదిలేసి.. మళ్లీ కొనుగోలు చేస్తుందని టాక్ వినిపించింది. అయితే వీటన్నింటినీ పటాపంచలు చేస్తూ కావ్యపాప.. తన కోర్ టీంపై మళ్లీ భరోసాతో ముందుకు వెళ్తోంది. కావ్యా పాప కోర్ టీం విషయానికొస్తే.. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ కచ్చితంగా మరోసారి ఓపెనింగ్ బ్యాటర్లుగా బరిలోకి దిగనున్నారు. అలాగే మిడిలార్డర్‌లో ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ ఉండకనే ఉన్నారు. ఆ తర్వాత నితీష్ కుమార్ రెడ్డి, అనికేట్ దిగనుండగా.. వీరికంటే ముందు మరో ఆల్‌రౌండర్-కమ్ ఫినిషర్ రోల్ కోసం ఓ ప్లేయర్‌ను వేలంలో కొనుగోలు చేయడానికి హైదరాబాద్ యాజమాన్యం ఆసక్తిగా చూస్తోంది. కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కూడా అతడి కోసం కోట్లు అయినా ఖర్చు చేయాలని చెప్పాడట. అతడెవరో కాదు.. కామెరాన్ గ్రీన్. గాయం నుంచి కోలుకున్న ఈ ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్.. అటు వన్డేలు, ఇటు టీ20ల్లో దుమ్ములేపుతున్నాడు. అలాగే మరికొన్ని రోజుల్లో యాషెస్ టెస్ట్ సిరీస్ ప్రారంభం అవుతుండటంతో.. అందరి ఫోకస్ అతడిపైనే పడింది. ఇక్కడ కామెరాన్ గ్రీన్ కోసం హైదరాబాద్‌కు మినీ వేలంలో గట్టి పోటీ ఎదురయ్యేలా కనిపిస్తోంది. అటు కేకేఆర్, చెన్నై కూడా ఈ ఆల్‌రౌండర్ కోసం పోటీ పడుతున్నాయి. మరి ఎవరికి దక్కుతాడో చూడాలి.

# నంబర్ 1 స్థానం కోల్పోయిన రోహిత్ శర్మ

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మకి అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో స్వల్ప షాక్ తగిలింది. కేవలం మూడు వారాల పాటు నంబర్-1 స్థానంలో కొనసాగిన రోహిత్ శర్మ, ఆ కిరీటాన్ని ఇప్పుడు కోల్పోయాడు. ఆస్ట్రేలియా పర్యటనలో హాఫ్ సెంచరీ, సెంచరీ ఇన్నింగ్స్‌ల ద్వారా నంబర్-1 స్థానానికి చేరుకున్న రోహిత్, తాజా ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి పడిపోయాడు. అయితే రోహిత్ శర్మను వెనక్కి నెట్టిన ఆ న్యూజిలాండ్ బ్యాటర్, అతడి కంటే కేవలం ఒక్క పాయింట్ మాత్రమే ముందుండటం విశేషం. ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ డారిల్ మిచెల్ అగ్రస్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన మొదటి వన్డేలో మిచెల్ సెంచరీ (119 పరుగులు, 118 బంతులు) చేయడంతో, ఈ ప్రదర్శన అతడికి ర్యాంకింగ్‌లో బాగా కలిసొచ్చింది. అంతకుముందు మూడో స్థానంలో ఉన్న మిచెల్, ప్రస్తుతం 782 రేటింగ్ పాయింట్స్ తో నంబర్-1 స్థానాన్ని దక్కించుకున్నాడు. రోహిత్ శర్మ ఇప్పుడు 781 రేటింగ్ పాయింట్స్ తో రెండో స్థానానికి పడిపోయాడు. ఆఫ్ఘనిస్తాన్ ఆటగాడు ఇబ్రహీం జద్రాన్ మూడో స్థానంలో ఉన్నాడు. డారిల్ మిచెల్ అగ్రస్థానానికి చేరుకోవడం న్యూజిలాండ్ క్రికెట్ చరిత్రలో ఒక అరుదైన రికార్డు. ఎందుకంటే సుమారు



47 సంవత్సరాల తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన ఒక బ్యాటర్ వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్-1 స్థానాన్ని దక్కించుకోవడం ఇదే తొలిసారి. ఇంతకుముందు 1979 సంవత్సరంలో గ్లెన్ టర్నర్ నంబర్-1 వన్డే బ్యాటర్‌గా నిలిచాడు. డారిల్ మిచెల్ ఈ ఏడాది (2025) అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఈ సంవత్సరం 16 ఇన్నింగ్స్‌లలో 54.35 సగటుతో 761 రన్స్ చేశాడు. రోహిత్ శర్మ వన్డే ర్యాంకింగ్‌లో కేవలం ఒక్క పాయింట్ తేడాతో వెనుకబడటం వలన నంబర్-1 స్థానాన్ని తిరిగి దక్కించుకోవడానికి అతనికి వెంటనే ఒక చక్కటి అవకాశం ఉంది. నవంబర్ 30 నుంచి భారత్, సౌతాఫ్రికాతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్‌లోని మూడు మ్యాచ్‌లలోనూ రోహిత్ శర్మ మంచి ప్రదర్శన చేస్తే, డారిల్ మిచెల్‌ను దాటి మళ్లీ అగ్రస్థానాన్ని సొంతం చేసుకోవడం ఖాయం. రోహిత్ శర్మ ప్రస్తుతం టీ20, టెస్ట్ ఫార్మాట్‌ల నుంచి రిటైర్మెంట్ తీసుకుని కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో డారిల్ మిచెల్ (782), రోహిత్ శర్మ (781) మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు. ఆ తర్వాత, ఇబ్రహీం జద్రాన్ (764), శుభమాన్ గిల్ (745), విరాట్ కోహ్లీ (725) వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగుతున్నారు. భారత బ్యాటర్లలో శ్రేయస్ అయ్యర్ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని ఎనిమిదో స్థానానికి చేరుకున్నాడు. శ్రీలంక ఆటగాడు చరిత్ అసలంక 3 స్థానాలు దిగజారి తొమ్మిదో స్థానానికి పడిపోవడం వలన బాబర్ ఆజం (ఆరో స్థానం), హ్యారీ టెక్టర్ (ఏడో స్థానం) లకు కూడా ర్యాంకుల్లో ప్రయోజనం కలిగింది.

# రింకూ సింగ్ భారీ శతకం..



ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీలో టీమిండియా హిట్టింగ్ సెన్సేషన్ రింకూ సింగ్ దుమ్మురేపుతున్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లోనూ తనదైన బ్యాటింగ్‌తో శతకాల మోత మోగిస్తున్నాడు. ఈ దేశవాళీ టోర్నీలో ఉత్తరప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న రింకూ సింగ్.. తమిళనాడుతో బుధవారం డ్రాగా ముగిసిన మ్యాచ్‌లో భారీ శతకంతో చెలరేగాడు. 247 బంతులాడిన రింకూ సింగ్ 17 ఫోర్లు, 6 సిక్స్‌లతో 176 పరుగుల భారీ స్కోర్ చేశాడు. తృటిలో డబుల్ సెంచరీ చేజార్చుకున్నాడు. దాంతో ఈ మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 145.1 ఓవర్లలో 460 పరుగుల భారీ స్కోర్ చేసింది. 5 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన తమిళనాడు ఆఖరి రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్లకు 103 పరుగులు చేసింది. ఫలితం తేలే పరిస్థితి లేకపోవడంతో ఇరు జట్ల కెప్టెన్లు డ్రాకు అంగీకరించారు. దాంతో నిర్ణీత సమయం కంటే ముందే ఈ మ్యాచ్ ముగిసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన తమిళనాడు 455 పరుగుల భారీ స్కోర్ చేసింది. బాబా ఇంద్రజిత్(149), ఆంద్రూ సిద్దార్థ్(121) సెంచరీలతో రాణించారు. రింకూ సింగ్ భారీ శతకంతోనే ఈ మ్యాచ్‌లో యూపీ ఓటమిని తప్పించుకుంది. ఆంధ్రతో జరిగిన తొలి రంజీ మ్యాచ్‌లోనూ రింకూ సింగ్ 165 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ మ్యాచ్ కూడా ఫలితం తేలకుండా డ్రాగానే ముగిసింది. రింకూ సింగ్‌కు ఇది 9వ ఫస్ట్ క్లాస్ సెంచరీ. వరుసగా రెండో 150ం స్కోర్. 52 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 59.07 యావరేజ్‌తో రాణించిన రింకూ సింగ్‌పై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. తమిళనాడు, ఆంధ్ర స్పిన్నర్లను రింకూ సమర్థవంతంగా ఎదుర్కోవడంతో సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌కు రింకూ సింగ్‌ను తీసుకోవాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. కోల్‌కతా వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో స్పిన్ బౌలింగ్ ఆడలేక టీమిండియా 30 పరుగుల తేడాతో ఓడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రెండో టెస్ట్‌కు రింకూ సింగ్‌ను తీసుకోని తుది జట్టులో అవకాశం ఇవ్వాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. యూపీ తరఫున ఐదో స్థానంలో ఆడుతూ అద్భుతంగా రాణిస్తున్న రింకూ సింగ్‌ను టీమిండియాలో కూడా అదే స్థానంలో ఆడించాలని గంభీర్‌కు నెటిజన్లు సూచిస్తున్నారు. భారత టీ20 టీమ్‌లో భాగంగా ఉన్న రింకూ సింగ్.. తుది జట్టులో చోటు దక్కించుకోలేకపోతున్నాడు.

# అండర్ 14, 16 క్రీడా టోర్నీలను రద్దు చేయండి

• ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీం కోర్టు



దేశ రాజధాని న్యూఢిల్లీలో అండర్ 14, 16 క్రీడా టోర్నీలను రద్దు చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రస్తుతం ఢిల్లీలో నెలకొన్న వాయు కాలుష్యంపై చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అండర్ 16, అండర్ 14 ఇంటర్ జోనల్ క్రీడా టోర్నీలను నిర్వహించేందుకు సిద్ధమవుతున్న ఢిల్లీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయవాది అపరాజితా సింగ్ వేసిన పిటిషన్‌ను బీఆర్ గవాయ్-కే వినోద్ చంద్రన్ ధర్మాసనం బుధవారం విచారించింది. ఈ కాలుష్యం మధ్య క్రీడా టోర్నీలు నిర్వహిస్తే.. పిల్లలను గ్యాస్ చాంబర్స్‌లో పెట్టినట్లవుతుందని, వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని కోర్టు వ్యాఖ్యానించింది. కాలుష్యం తగ్గేవరకు పాఠశాలల్లో క్రీడా టోర్నీలు నిర్వహించవద్దని, సురక్షిత ప్రాంతాల్లో ఈ టోర్నీలు నిర్వహించాలని సూచించింది. అవసరమైతే కాలుష్యం తగ్గే వరకు టోర్నీలను వాయిదా వేయాలని పేర్కొంది. ఈ మేరకు ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్‌కు సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. కాలుష్యం తీవ్రంగా ఉండే నవంబర్, డిసెంబర్ నెలల్లో ఎలాంటి క్రీడా ఈవెంట్స్ నిర్వహించవద్దని పేర్కొంది.

## 24ఏళ్లు పూర్తి చేసుకున్న అమృతం సీరియల్



తెలుగు టీవీ చరిత్రలో సువర్ణాధ్యాయంగా నిలిచిన కామెడీ సిట్‌కామ్ 'అమృతం' ప్రసారమై 24 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో అభిమానులు, సినీ ప్రముఖులు ఈ సీరియల్ జ్ఞాపకాలను పంచుకుంటూ పోస్టులతో సందడి చేస్తున్నారు. 2001 నవంబర్ 18న జెమిని టీవీలో ప్రారంభమైన ఈ సిట్‌కామ్ 2007 నవంబర్ 18 వరకు విజయవంతంగా ప్రసారమైంది. ఆరు సంవత్సరాలలో దాదాపు 313 ఎపిసోడ్‌లతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. 'అమృతం' కేవలం కామెడీ సీరియల్ మాత్రమే కాదు మధ్య తరగతి జీవితంలోని సమస్యలు, ఆశలు, నిరాశలను హాస్యం రూపంలో అద్దం పట్టించింది. ప్రముఖ నిర్మాత, రచయిత గుణ్ణం గంగరాజు ఈ హాస్య ధారావాహికను సృష్టించి, నిర్మించగా.. అమృతం పాత్రలో శివాజీ రాజా, నరేష్, హర్షవర్ధన్ కాలానికి అనుగుణంగా నటించారు. అంజి పాత్రలో గుండు హనుమంతురావు నటించగా.. సర్వం పాత్రలో వాసు ఇంటూరి, అప్పాజీ పాత్రలో శివన్నారాయణ నరిపెద్ది నటించి మెప్పించారు.



### నిన్న అదితి..నేడు శ్రియా

## నకిలీ వాట్సప్ క్రియేట్ చేసిన దుండగులు

నటి అదితిరావు హైదరి పేరుతో ఇటీవల నకిలీ వాట్సప్ క్రియేట్ చేసి ఒక వ్యక్తి ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో నటి శ్రియ శరణ్ ఈ నకిలీ వాట్సప్ బారినపడ్డారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. అభిమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వాట్సప్ ఎవరిదో నాకు తెలియదు. దయచేసి ఇలాంటివారితో చాట్ చేసి మీ విలువైన సమయాన్ని వృథా చేసుకోకండి. ఇలా జరగడం నాకు బాధగా ఉంది. ఇది నేను కాదు.. ఈ నంబర్ నాది కాదు. దురదృష్టం ఏంటంటే.. ఈ వ్యక్తి నా సన్నిహితులను నేను కలిసి వర్క్ చేయనున్న వారికి మెసేజ్‌లు చేస్తున్నాడు. అందరూ అప్రమత్తంగా ఉండండి అంటూ శ్రియ తెలిపారు. తన పేరు, ఫొటో వినియోగిస్తూ ఓ వ్యక్తి ఫొటోగ్రాఫర్లను మోసం చేస్తున్నాడని, అలాంటి ఫేక్ అకౌంట్ నుంచి జాగ్రత్తగా ఉండాలంటూ నటి అదితిరావు హైదరి ఇటీవల విజ్ఞప్తి చేశారు. 'నా పేరుతో పాటు ఫొటోను ప్రొఫైల్‌గా పెట్టుకొని.. ఫొటోషూట్స్ పేరిట పలువురు ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేస్తున్నట్టు తెలిసింది. ఫొటోషూట్ లాంటి వాటికోసం ఎవరినైనా కాంటాక్ట్ అవ్వాలన్నా.. నేను వ్యక్తిగత ఫోన్ నంబరు వాడను. నా టీమ్ ద్వారానే వారిని సంప్రదిస్తుంటా. ఒకవేళ మీకు ఇలాంటి మెసేజ్‌లు వస్తే.. మా ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా తెలియజేయండి' అని పేర్కొన్నారు.



## భయపెట్టనున్న అల్లరి నరేశ్..

### హారర్ థ్రిల్లర్‌కు సెన్సార్ క్లియర్

విలక్షణ నటుడు అల్లరి నరేశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న హారర్ థ్రిల్లర్ '12%ూా% రైల్వే కాలనీ' విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని %ఖ/ూా% సర్టిఫికెట్‌ను పొందింది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ అధికారికంగా ప్రకటించింది. అనేక మలుపులతో కూడిన ఈ థ్రిల్లర్‌ను ఆస్వాదించడానికి సిద్ధంగా ఉండాలని ప్రేక్షకులకు సూచించింది. ఈ సినిమాకు 'పొలిమేర', 'పొలిమేర 2' చిత్రాలతో ప్రసిద్ధి చెందిన డా. అనిల్ విశ్వనాథ్ కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు అందించడంతో పాటు షోరన్నర్‌గా కూడా వ్యవహరించారు. నాని కాసరడ్డ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. దర్శకత్వంతో పాటు ఎడిటింగ్ బాధ్యతలను కూడా ఆయనే నిర్వర్తిస్తున్నారు. శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ టీజర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఇందులో అల్లరి నరేశ్ ఎంతో సీరియస్ పాత్రలో కనిపించారు. టీజర్‌లో దెయ్యాలు కొందరికే ఎందుకు కనిపిస్తాయంటూ వినపడే వాయిస్ ఓవర్, ఉత్కంఠభరితమైన సన్నివేశాలు సినిమా నేపథ్యాన్ని తెలియజేశాయి. చివర్లో అల్లరి నరేశ్ ఒకరిని కాల్చి చిరునవ్వుతో కనిపించడం ప్రేక్షకులలో క్యూరియాసిటీని పెంచింది. ఈ చిత్రంలో 'పొలిమేర' ఫేమ్ డా. కామాక్షి భాస్కర్ల కథానాయికగా నటిస్తుండగా, సాయి కుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ సినిమా, నవంబర్ 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.




## వారణాసి నుంచి రణకుంభ పాట విడుదల

దిగ్గజ దర్శకుడు రాజమౌళి, మహేశ్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం వారణాసి. ఈ సినిమాకు కేఎల్ నారాయణ నిర్మాతగా వ్యవవహరిస్తుండగా ఎంఎం కీరవాణి సంగీత అందించబోతున్నాడు. ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా కుంభ అనే పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే ఇటీవలే ఈ మూవీ గ్లోబ్ ట్రాటర్ పేరుతో ఈవెంట్‌ను జరుపుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇందులో పాడిన పృథ్వీరాజ్‌కి సంబంధించిన 'రణ కుంభ' పాటను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. 'ప్రళయం ప్రళయం' అంటూ సాగే ఈ పాట గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది. 'వారణాసి' సినిమాకు సంబంధించి ఇటీవలే రామోజీ ఫిల్మ్ సిటీలో గ్లోబ్ ట్రాటర్ అనే పేరుతో ఈవెంట్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుక మొదట ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో మాత్రమే స్ట్రీమింగ్ అయ్యింది. అయితే తాజాగా ఈ వేడుకకు సంబంధించిన మొత్తం వీడియోను చిత్రబృందం యూట్యూబ్ వేదికగా వదిలింది. గంట 37 నిమిషాల నిడివి కలిగిన ఈ వీడియో ప్రస్తుతం డిజిటల్ వేదికగా వైరల్‌గా మారింది. కాగా ఈ వేడుకకు సంబంధించిన వీడియోకు వీక్షకుల సంఖ్య కూడా పెరుగుతోంది.




## మరో వివాదంలో ధనుష్

### టీవీ నటి మాన్యా ఆనంద్ సంచలన వ్యాఖ్యలు

నిత్యం ఏదో ఓ వార్తలో ప్రధానంగా నిలిచే తమిళ స్టార్ హీరో ధనుష్ పై మరో కొత్త వివాదం రేగింది. ఈసారి ప్రముఖ టీవీ నటి మాన్యా ఆనంద్ చేసిన సంచలన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించిన విషయాలు ఇప్పుడు తమిళ సినీ పరిశ్రమలో పెద్ద కలకలం రేపుతున్నాయి.వివరాల్లోకి వెళితే.. ధనుష్ హీరోగా చేస్తున్న ఓ సినిమాలో ముఖ్యమైన పాత్ర ఇస్తామని చెప్పి ఆయన మేనేజర్ శ్రేయాస్ తనను సంప్రదించాడని, నేను కూడా 'ఒక మంచి అవకాశం వస్తుందని నిజంగా నమ్మాను. కానీ రోజులు గడిచేకొద్దీ వాళ్లు అడిగిన మాటలు, ప్రవర్తన చూసి నేను షాక్ అయ్యానని పేర్కొంది. 'పాత్ర కోసం కొన్ని కమిట్‌మెంట్‌లు ఇవ్వాలి' అని సూచిస్తూ, ధనుష్‌తో 'అడ్జస్ట్మెంట్' చేయాలని ఒత్తిడి తెచ్చినట్లు ఆమె ఆరోపించింది. వారి అసలు ఉద్దేశం త్వరగానే తెలుసుకుని నేను జాగ్రత్త పడ్డానని కానీ పాత్ర కోసం మహిళలపై ఇలాంటి ఒత్తిడి తేవడం చాలా తప్పని మాన్యా ఇంటర్వ్యూలో తెలిపింది. ఆ విషయం నన్ను తీవ్రంగా కలచివేసిందని వివరించింది. ఇంకా మాన్యా మాట్లాడుతూ..ఇలాంటి ఒత్తిళ్లు, 'అడ్జస్ట్మెంట్' పేరుతో జరిగే అనైతిక డిమాండ్లు చిత్రపరిశ్రమలో ఇంకా కొనసాగుతున్నాయని, కొత్తగా వచ్చే నటీమణులు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు భయంతో బయట పెట్టలేరని, ఈ విషయాలు బహిరంగంగా చెప్పడానికి చాలా ధైర్యం కావాలని, తనలాంటి వారు మాట్లాడితేనే మార్పు వస్తుందని ఆమె అన్నారు. అయితే.. అమె ఈ ఘటన ఎప్పుడు జరిగింది, ఏ సినిమా విషయంలో చోటు చేసుకున్నది, ఇప్పుడే ఎందుకు బయట పెట్టిందనే విషయాలు మాత్రం చెప్పలేదు.అయితే అయితే ధనుష్, లేదా ఆయన టీమ్, మేనేజర్ శ్రేయాస్ ఈ ఆరోపణలపై ఇప్పటి వరకు ఎవరూ స్పందించలేదు. అయితే.. వైరల్‌గా మారిన ఈ వివాదంపై అరోపణలు చేసిన నటి మాన్యా ఆనంద్ స్పందించి ఇన్స్టాలో ఓ న్యూస్ షేర్ చేసుకుంది. నా ఇంటర్వ్యూ అధారంగా చాలా ఛానళ్లు ధనుష్‌పై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నాయని స్పష్టం చేసింది. దయచేసి ఒరిజినల్ వీడియోను చూసి ఓ నిర్ణయానికి వచ్చి మట్లాడండి అని కోరింది. నన్ను సంప్రదించిన వ్యక్తి తన పేరు శ్రేయాస్ అని చెప్పుకుంటూ సినిమాకి అవకాశాలు ఇస్తానని మాట్లాడిన వ్యక్తి నిజమైనవాడు కాకపోవచ్చని నేను ఆ వీడియోలో స్పష్టంగా పేర్కొన్నానని, ఆ నంబర్‌ను ధనుష్ సర్ టీమ్‌కు పంపించి నిజానిజాలు తెలుసుకుంటానని కూడా చెప్పానని వివరించింది.





## ఆంధ్రా కింగ్ తాలూకా ట్రైలర్ విడుదల



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా దర్శకుడు పి. మహేష్ బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్-మెర్విన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే ఈ చిత్రంలో రామ్.. ఒక సూపర్ స్టార్‌కి వీరాభిమానిగా కనిపించనున్నారు. కన్నడ స్టార్ ఉపేంద్ర గారు పోషించిన 'ఆంధ్రా కింగ్' పాత్రకు రామ్ ఎంతటి డైహార్డ్ ఫ్యాన్ అనే అంశాన్ని ట్రైలర్ హైలైట్ చేసింది. రామ్ పోతినేని ఎనర్జీ, మాస్ డైలాగ్స్ టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. రావు రమేష్, మురలీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ వంటి ప్రముఖ నటులు ఇతర ముఖ్యపాత్రల్లో కనిపిస్తున్నారు.